నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

జమ్ముకశ్మీర్‌లో ఎస్ఐని కాల్చి చంపిన ఉగ్రవాదులు

న్యూఢిల్లీ, జూన్ 18:ఎస్ఐని ఉగ్రవాదులు కాల్చిచంపిన ఘటన జమ్ముకశ్మీర్‌లో చోటుచేసుకుంది. ఉగ్రవాదులు ఇంట్లో ఉన్న పోలీస్ ఆఫీసర్‌ను కాల్చి చంపారు. పుల్వామా జిల్లా పాంపోర్ ప్రాంతంలోని సంబూరాలోని ఎస్ఐ ఫరూఖ్ అహ్మద్ మీర్ ఇంటిపై శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ముష్కరులు దాడిచేశారు. ఇంట్లో ఉన్న అతడిపై కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన అతడు మృతిచెందాడని అధికారులు వెల్లడించారు. ఆయన ప్రస్తుతం లేత్‌పొరాలో ఐఆర్‌పీ 23వ బెటాలియన్‌లో పనిచేస్తున్నారని చెప్పారు.

హైదరాబాద్ | ఆదివారం 19-6-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 257 | పేజీలు:6 | వెల: రూ.1/-

అగ్నివీరులకు రక్షణ మంత్రిత్వ శాఖలో 10 శాతం రిజర్వేషన్: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, జూన్ 18: సాయుధ దళాల్లో నాలుగేళ్ల కాంట్రాక్ట్ రిక్రూట్‌మెంట్ పథకం అగ్నిపథ్‌పై దేశ వ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల తర్వాత అగ్నివీరుల భవిష్యత్‌పై భరోసా ఇచ్చేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతోపాటు బీజేపీ పాలిత రాష్ట్రాలు పలు ప్రకటనలు చేస్తున్నాయి. అగ్నిపథ్‌పై దేశ వ్యాప్తంగా నిరసనల నేపథ్యంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాల అధిపతులతో శనివారం సమావేశమయ్యారు. అగ్నిపథ్ స్కీమ్‌పై వారితో చర్చించారు. రక్షణ మంత్రిత్వ శాఖ ఖాళీల్లో అర్హులైన అగ్నివీరులకు 10 శాతం రిజర్వేషన్ ప్రతిపాదనకు రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. అలాగే ఇండియన్ కోస్ట్ గార్డ్, రక్షణ పౌర పోస్టులు, 16 డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ సంస్థల్లో కూడా అగ్నివీరులకు పది శాతరం రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం మాజీ సైనికులకు వర్తింప చేసే రిజర్వేషన్‌కు ఇది అదనమని పేర్కొన్నారు.

రాజ్‌నాథ్ సింగ్ మంత్రిత్వ కార్యాలయం ఈ మేరకు శనివారం ట్వీట్ చేసింది. 'ఈ నిబంధనలు అమలు చేయడానికి సంబంధిత రిక్రూట్‌మెంట్ నియమాలకు అవసరమైన సవరణలు చేస్తాం. డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ సంస్థలు తమ రిక్రూట్‌మెంట్ నిబంధనలకు ఇలాంటి సవరణలు చేయాలని సూచిస్తాం. అవసరమైన వయోపరిమితి సడలింపు కూడా చేస్తాం' అని రక్షణ మంత్రిత్వ శాఖ అందులో పేర్కొంది.

విశాఖకు పాకిన అగ్నిపథ్ ఆందోళనలు.. 12 గంటల వరకు రైల్వే స్టేషన్ బంద్

అమరావతి, జూన్ 18: అగ్నిపథ్ ఆందోళనలు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి వ్యాపించాయి. అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా ఆర్మీ అభ్యర్థులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. అయితే రైల్వే స్టేషన్లపై దాడి జరగొచ్చన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, పోలీసులు అప్రమత్తమయ్యారు. మధ్యాహ్నం 12 గంటల వరకు అధికారులు విశాఖ రైల్వే స్టేషన్‌ను మూసివేశారు. రైల్వే స్టేషన్‌కు వెళ్లే అన్ని మార్గాలను బారికేడ్లతో మూసివేశారు. అటువైపు వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నారు.

ముందుజాగ్రత్తగా గోదావరి, గరీబ్‌రథ్, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లను దువ్వాడ, అనకాపల్లిలో నిలిపివేశారు. ప్రయాణికులు అక్కడే దిగి విశాఖ వెళ్లాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో ఒడిశా, బెంగాల్‌వైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు.

గుంటూరు జిల్లాలోని కొత్తపేట పోలీస్ స్టేషన్ వద్ద ఆర్మీ అభ్యర్థులు నిరసన తెలుపుతున్నారు. రైల్వే స్టేషన్ వైపు దూసుకొస్తున్న వారిని అరెస్టు చేస్తున్నారు. రైల్వేస్టేషన్, ఆర్మీ రిక్రూట్మెంట్ బోర్డు వద్ద పోలీసులు భారీగా మోహరించారు. విజయవాడ నుంచి వచ్చే రైళ్లను అధికారులు దువ్వాడ వద్ద నిలిపివేస్తున్నారు. హౌరా నుంచి వచ్చే రైళ్లన్నీ కొత్తవలస వద్ద దారిమళ్లించారు.

ట్యాంకర్, వాహనం ఢీ- నలుగురు బాలురతో సహా ఆరుగురు మృతి

లక్నో, జూన్ 18: ఆయిల్ ట్యాంకర్, ఒక వాహనం ఢీకొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో నలుగురు బాలురతో సహా ఆరుగురు మరణించారు. ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో సమీపంలో శనివారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. హరౌని-మోహన్ రోడ్‌లో డీజే పరికరాలతోపాటు 12 మంది ప్రయాణిస్తున్న మినీ ట్రక్‌ను ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. దీంతో ఆ వాహనంలోని ఆరుగురు చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. మృతులను శైలేంద్ర (35), రామధర్ (15), పురుషోత్తం (23), జైకరణ్ (16), సభంబర్ (13), రాహుల్ (13)గా గుర్తించారు. గాయపడిన వారిని ట్రామా సెంటర్‌లో చేర్పించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పోలీస్ అధికారి ఠాకూర్ తెలిపారు. మృతులు, గాయపడిన వారంతా హర్దోయ్ జిల్లా వాసులని చెప్పారు.

ల్పడ్డాడని, ఎదురుగా వస్తున్న వాహనాన్ని క్రాస్ చేయబోయి దానిని వేగంగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం అనంతరం ఆయిల్ ట్యాంకర్‌ను వీడి పారిపోయిన డ్రైవర్ కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రేమించి పెళ్లి చేసుకున్న నవ దంపతుల దారుణహత్య

పెరంబూర్(చెన్నై), జూన్ 12: తంజావూరు జిల్లాలో వివాహం చేసుకున్న ఐదు రోజుల్లోనే వధూవరులు దారుణ హత్యకు గురయ్యారు. కుంభకోణం సమీపం తుళుక్కవేలి ప్రాంతానికి చెందిన శరణ్య (24) తిరువణ్ణామలై జిల్లాకు చెందిన మోహన్ (31)ను ప్రేమించింది. ఇద్దరు వేర్వేరు సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో శరణ్య కుటుంబీకులు వివాహానికి అంగీకరించలేదు. అదే సమయంలో ఆమెకు బావమరిది రంజిత్‌తో వివాహం చేసేందుకు ఆమె అన్న శక్తివేల్ ఏర్పాట్లు చేపట్టాడు. ఈ విషయం తెలుసుకున్న శరణ్య ఇంటి నుంచి పారిపోయి ఐదు రోజుల క్రితం వివాహం చేసుకొని చెన్నైలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో, నవదంపతులను ఇంటికి రావాలని శరణ్య సోదరుడు శక్తివేల్ పిలుపుతో ఇద్దరూ సోమవారం ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో ప్రవేశించే సమయంలో అందజేసిన నీళ్లతో దంపతులు కాళ్లు శుభ్రపరచుకొనే సమయంలో శక్తివేల్, రంజిత్ కత్తులతో వారిపై దాడిచేసి దారుణంగా హతమార్చారు. చోళపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం కోసం కుంభకోణం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శక్తివేల్, అతడి బావమరిది రంజిత్ కుంభకోణం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో సంచలనం రేపింది.

చరిత్రలో నేటినిజం

(జూన్ 19 సోము ముఖర్జీ పుట్టినరోజు...)

-రాధశ్రీ

సెల్: 9494481210

అనాలోచిత నిర్ణయాలతో దేశాన్ని రావణకాష్ఠంగా మార్చారు : మంత్రి కేటీఆర్

నాగర్‌కర్నూల్, జూన్ 18: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తన అనాలోచిత నిర్ణయాలతో దేశాన్ని రావణకాష్ఠంగా మార్చారని రాష్ట్ర మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు మాట్లాడితే విషం చిమ్ముతున్నారు.. అర్థవంతమైన మాటలు మాట్లాడటం లేదని మండిపడ్డారు. హిందూ ముస్లిం మాటలు మాట్లాడి ప్రజలను రెచ్చగొడుతున్నారు. కులపిచ్చోడు, మత పిచ్చోడు మనకొద్దు.. మనకు కావాల్సింది సంక్షేమం, అభివృద్ధి. అభాగ్యులకు ఆసరాగా నిలిచే ప్రభుత్వం మనకు కావాలి. తెలంగాణ ప్రాంతం సుభిక్షంగా ఉంది. ఎవరెన్ని కారుకూతలు కూసినా పట్టించుకోవద్దు అని కేటీఆర్ సూచించారు.

కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 170 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని సమస్యలను పరిష్కరించుకుంటున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో తాగునీటి కోసం అనేక సమస్యలను ఎదుర్కొన్నాం. తెలంగాణ ఏర్పాటు తర్వాత మంచి నీటి కష్టాలు లేవు. ఎండాకాలం వస్తే రైతుల నిర్బంధిస్తారని, విద్యుత్ అధికారులు సబ్ స్టేషన్లలో ఉండేందుకు భయపడేది. ఇప్పుడు కరెంట్ కష్టాలు కూడా లేవు. వివిధ ప్రభుత్వాల్లో కానీ పనులు కేసీఆర్ నాయకత్వంలో పరి ష్కారం అయ్యాయని కేటీఆర్ పేర్కొన్నారు.

వచ్చే నెలలో కొత్త పెన్షన్లు.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు

8 ఏండ్లలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించామని కేటీఆర్ తెలిపారు. రూ. 200 ఉన్న పెన్షన్‌ను పది రెట్లు పెంచి రూ. 2016 ఇస్తున్నామని తెలిపారు. 2014కు ముందు కేవలం 29 లక్షల పెన్షన్లు మాత్రమే ఉండే.. ఇప్పుడు ఆ సంఖ్య 40 లక్షలకు చేరిందన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ల కోసం రూ. 800 కోట్లు ఖర్చు పెడితే.. ఇవాళ తెలంగాణ ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నదని చెప్పారు. కరోనాతో పాటు ఇతర సమస్యల కారణంగా గత మూడేండ్లుగా కొత్త పెన్షన్లు రాలేదు. వారందరికీ జులై, ఆగస్టు నెలలో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు లేని వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు.

జంక్షన్‌గా మారిపోనున్న కొల్లాపూర్..

కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గోపాల్ దిన్నె రిజర్వాయర్ ద్వారా 25 వేల ఎకరాలకు నీరు ఇవ్వబోతున్నామని కేటీఆర్ తెలిపారు. బాచారం హై లెవల్ కాలువను మంజూరు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. సోమశిల మీద బ్రిడ్జి కావాలని ఎమ్మెల్యే మొండిపట్టు పట్టి సాధించారు. ఆంధ్రాకు, తెలంగాణకు మధ్య కొల్లాపూర్ జంక్షన్‌గా మారిపోయే అవకాశం ఉంది. మామిడి మార్కెట్‌ను కూడా నియోజకవర్గానికి తీసుకొచ్చామన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలను తేవాలని ఎమ్మెల్యే కోరారు. భూమిని కేటాయిస్తే తప్పకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను తీసుకొస్తామన్నారు. సోమశిలలో 35 కాటేజీలు నిర్మించాం. అమరగిరిలో కూడా ఎకో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్నారు. ఉద్యానవన పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. 98 జీవోను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది..

అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా, జనహితమే అభిమతంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు పోతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 8 ఏండ్లలో ఏ రాష్ట్రంతోనూ ఎలాంటి పంచాయితీలు పెట్టుకోలేదు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేసుకుంటూ ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు మాత్రం ఒకటే లక్ష్యం పెట్టుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అంటుండు. రైతుల బతుకులు మారుస్తానని అంటున్నాడు. ఆ పార్టీకి ఎన్నో చాన్సులు ఇచ్చాం. 50 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నది. నెహ్రూ నుంచి మొదలు పెడితే రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దాకా ఈ దేశాన్ని ఏలారు. అయినా అభివృద్ధి జరగలేదు. తెలంగాణను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. వారి పోకడ చూస్తుంటే హంతకులే సంతాపం తెలిపినట్లు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది. వారికి చరిత్ర మాత్రమే మిగిలింది. భవిష్యత్ సున్నా. ఆ పార్టీ గెలిచే పరిస్థితి లేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి పరాభవాలు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఉద్ధరించే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీకి కులపిచ్చి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

అశ్రునయనాల మధ్య రాకేశ్ అంత్యక్రియలు.. పాడె మోసిన మంత్రులు

వరంగల్, జూన్ 18: ఆర్మీ అభ్యర్థి దామెర రాకేశ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య దబీర్‌పేట వైకుంఠధామంలో ముగిశాయి. రాకేశ్ పాడెను మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మోసి శ్రద్ధాంజలి ఘటించారు.

రాకేశ్ అంతిమయాత్రలో టీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నిన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన కాల్పుల్లో రాకేశ్ మృతి చెందిన సంగతి తెలిసిందే. బీజేపీ విధానాలు, ఆర్పీఎఫ్ పోలీసుల కాల్పులను నిరసిస్తూ రాకేశ్ అంతిమయాత్రలో నల్లజెండాలతో భారీ ప్రదర్శన చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా యువకులు నినాదాలు చేశారు. వరంగల్ ఎంజీఎం నుంచి ధర్మారం, నర్సంపేట అయ్యప్ప స్వామి ఆలయం, పాకాల సెంటర్ మీదుగా ఖానాపూర్ మండలం దబీర్‌పేట వరకు రాకేశ్ అంతిమయాత్ర కొనసాగింది.

బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ఇంద్రకరణ్‌రెడ్డి చర్చలు

నిర్మల్, జూన్ 18: బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ వెంకటరమణ పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యలపై మంత్రికి డైరెక్టర్ ప్రొ. సతీష్‌కుమార్ నివేదిక ఇచ్చారు. విద్యార్థులు తమ సమస్యలను ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తమ 12 డిమాండ్లు తీర్చాల్సిందేనని విద్యార్థుల పట్టుపట్టారు. అయితే రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియామకంపై పీఠముడి పడింది. చర్చలకు సహకరించాలని విద్యార్థులకు విద్యామంత్రి సబిత ఇంద్రారెడ్డి లేఖ రాశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని సబిత హామీ ఇచ్చారు.

బాసర రాజీవ్‌గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు వర్సిటీలో సమస్యలు పరిష్కరించాల్సిందేనంటూ ఆందోళన నిర్వహిస్తున్నారు. అధికారులు సచ్చజెప్పినా.. దారికి తెచ్చుకునేందుకు విద్యుత్తు, మంచినీటి సరఫరా బంద్ చేసినా ఫలితం లేకపోయింది. విద్యార్థులు మరింత పట్టుదలతో ఆందోళన నిర్వహించడంతో ఆ సౌకర్యాలను అధికారులు పునరుద్ధరించక తప్పలేదు. వర్సిటీలో రెగ్యులర్ వీసీ నియామకమే తమ ప్రధాన డిమాండ్ అంటూ ఆందోళన కొనసాగించారు. యూనివర్సిటీకి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి తమ సమస్యలు విని.. పరిష్కరించేంత వరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేశారు. కాగా.. వర్సిటీ పరిసరాలతో పాటు బాసరలో భారీగా పోలీసులను మోహరించారు.

నీరుకుల్ల గ్రామంలో పోచమ్మ బోనాలు.. పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్ , జూన్ 18(నేటినిజం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని నీరుకుల్లలో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లి దయ అందరిమీద ఉండాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వేడుకున్నారు.

నాలుగు రోజులుగా నీరుకుల్ల గ్రామంలో పోచమ్మ తల్లి భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి వంటి మహోత్సవ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలు కలిసి ఇ సంతోషంతో చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. చివరిరోజైన పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు నీరుకుల్ల గ్రామ డప్పు చప్పులతో ర్యాలీగా బయలుదేరి పోచమ్మ దేవాలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి విజేందర్ తో పాటు జిల్లా రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసర్ల అనంత రెడ్డి , ఎం పి పి బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సింగిల్విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎంపిటిసి శీలం శంకర్, సర్పంచ్ కొలిపాక అరుణజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి, పొన్నం సంపత్, అంజయ్య, చొక్కయ్య, మాజీ సర్పంచ్ బోయిని రాజ మల్లయ్య, వైకుంఠం, తెరాస నాయకులతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఒక అమ్మగా బాధేస్తుంది.. ఆందోళన విరమించండి.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18:బాసర ట్రిపుల్ ఐటీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని, దయచేసి ఆందోళన విరమించాలని విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారం కోసం డైరెక్టర్‌ను కూడా నియమించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ వెంకటరమణను క్యాంపస్‌కు పంపించామని, వారితో కూడా చర్చించండి అని సబిత సూచించారు. స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ, యూనివర్సిటీ కమిటీ అంతర్గతంగా చర్చించుకొని, సమస్యలను పరిష్కారించుకోవాలని చెప్పారు. కొవిడ్ కారణంగా చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో కొంత జాప్యం జరిగి ఉండొచ్చన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులను సీఎం కేసీఆర్ దృష్టిలో ఉంచుకొని, ఈ క్యాంపస్‌లో 1000 నుంచి 1500కు అడ్మిషన్స్ పెంచడం జరిగిందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బాసర ట్రిపుల్ ఐటీకి మంచి పేరుంది. అలాంటి యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలగవద్దని మాత్రమే కోరుతున్నాను. రాజకీయాలకు ఈ యూనివర్సిటీ వేదిక కావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. గత కొన్ని రోజులుగా ఎండలో, వానలో కూర్చొని మీరు నిరసనలు చేస్తున్న దృశ్యాలను చూస్తుంటే.. ఓ మంత్రిగానే కాదు.. ఓ అమ్మగా బాధేస్తుందన్నారు. ఇది మీ ప్రభుత్వం.. దయచేసి ఆందోళనలు విరమించి, చర్చించండి.. మీ సమస్యలను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న మోదీ సర్కార్ : కాంగ్రెస్

ముంబై, జూన్ 18 ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలె ఆరోపించారు. రాజ్యసభ ఎన్నికల సందర్భంగా విపక్షాలను బెదిరించారని, ఇప్పుడు కూడా అదికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కాషాయ నేతలపై మండిపడ్డారు.

దీనికి తమ వద్ద తగిన ఆధారాలున్నాయని, సరైన సమయంలో వీటిని ప్రజల ముందుంచుతామని అన్నారు. జూన్ 20న జరిగే మహారాష్ట్ర శాసన మండలి ఎన్నికల్లో మహా వికాస్ అఘది (ఎంవీఏ) అభ్యర్థులు ఆరుగురు విజయం సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు.

బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తున్నా తమ అభ్యర్థుల గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. మొత్తం పది స్థానాలకుగాను 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎంవీఏ భాగస్వామ్య పక్షాలైన శివసేన, ఎన్‌సీపీ, కాంగ్రెస్‌ల నుంచి ఇద్దరేసి అభ్యర్థులు బరిలో ఉండగా బీజేపీ అయిదుగురు అభ్యర్థులను పోటీలో నిలిపింది.

అగ్నిపథ్ నిరసనలకు మోదీ సర్కారే బాధ్యత వహించాలి : ప్రభుత్వ విప్ బాల్క సుమన్

హైదరాబాద్, జూన్ 18: అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలకు పూర్తి బాధ్యత మోదీ సర్కారే వహించాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ డిమాండ్ చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్మీలో చేరడాన్ని యువత దైవకార్యంగా భావిస్తుంది. కానీ యువతను మోదీ విస్మరించడం బాధ్యతరాహిత్యమని మండిపడ్డారు. ఇప్పటికైనా మోదీ ఈ పథకాన్ని పున:సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ అనాలోచిత నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని పేర్కొన్నారు. మోదీ అదానీ సేవలో తరిస్తూ.. దేశ ప్రజలను మరిచిపోతున్నారని విమర్శించారు.

మోదీ తుగ్లక్ విధానాలపై దేశం గళమెత్తాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోదీ ఫాసిస్ట్ విధానాలపై టీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో జరిగిన హింసకు టీఆర్ఎస్ బాధ్యత వహించాలని బండి సంజయ్, కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం దుర్మార్గమని చెప్పారు. మోదీ తూటాలకే తెలంగాణ బిడ్డలు బలయ్యారని బాల్క సుమన్ పేర్కొన్నారు. మోదీ తూటాలకు బలైన రాకేశ్ కుటుంబానికి టీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీకి శంకరగిరి మాన్యాలు తప్పవన్నారు. తెలంగాణ బిడ్డల రక్తం కళ్లజూసిన వారెవ్వరూ బాగుపడలేదని ఆయన స్పష్టం చేశారు. కశ్మీర్ నుంచి కన్యకుమారి దాకా ప్రజలందరూ బీజేపీపై తిరుగుబాటు చేయాలని కోరారు. ఆర్మీ నియామక ప్రక్రియను తక్షణమే చేపట్టాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు.

పరిస్థితులకు తగినట్లు సాయుధ దళాల్లో సంస్కరణలు: ఆర్మీ చీఫ్

హైదరాబాద్, జూన్ 18: సాయుధ దళాల్లో పరిస్థితులకు తగినట్లు సంస్కరణలను చేపడుతున్నట్లు ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే తెలిపారు. ఇవాళ దుండిగల్‌లో జరిగిన ఎయిర్‌ఫోర్స్ అకాడమీ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. అక్కడ జరిగిన ఈవెంట్‌లో మాట్లాడుతూ.. సరిహద్దుల్లోనూ, దేశంలోనూ సవాళు పెరిగాయని, దానికి తగినట్లు సంసిద్ధంగా ఉండే రీతిలో దళాలను ఆధునీకరిస్తున్నట్లు ఆర్మీ చీఫ్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ రోబోటిక్స్, హైపర్‌సోనిక్స్ లాంటి కొత్త టెక్నాలజీతో యుద్ధ రంగం భిన్నంగా మారిందని, దానికి తగినట్లే సంస్కరణలు తప్పవన్నారు. సాయుధ బలగాలకు చెందిన మానవ వనరుల రంగంలోనూ సంస్థాగత సంస్కరణలు చేపడుతున్నామని, ఆత్మనిర్భర్ భారత్‌పై దృష్టిపెడుతూ ఇతర రంగాల వృద్ధిపై ఫోకస్ పెట్టినట్లు ఆయన తెలిపారు. భారత్‌లో భద్రత చాలా విశాలమైందని, సంక్లిష్టమైందని, బహుముఖంగా ఉంటుందని ఆయన అన్నారు. బోర్డర్ల వద్ద, ఇంటర్నల్ సెక్యూర్టీ సమస్యల వల్ల నిత్యం సంసిద్ధంగా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. టెక్నాలజీపై దృష్టి పెట్టడం ఇప్పుడు ఆప్షన్ కాదని, అతి అత్యవసరమని ఆర్మీ చీఫ్ తెలిపారు.

దబ్బీపూర్‌కు చేరుకున్న రాకేశ్ మృతదేహం

వరంగల్, జూన్ 18:రాకేశ్ మృతదేహం ఆయన సొంత గ్రామం నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం దబ్బీపూర్ చేరుకుంది . రాకేశ్ మృతదేహంతో పాటు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ మాలోత్ కవిత, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మా రెడ్డి, ఆరూరి రమేశ్, ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, నన్నపనేని నరేందర్, సీతక్క దబ్బీపూర్ కు వెళ్లారు. మంత్రులు రాకేశ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా రాకేష్ కుటుంబానికి అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు.

82 ఏఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.. దరఖాస్తులకు జులై 11వరకు లాస్ట్ డేట్

హైదరాబాద్, జూన్ 18:టీఎస్ఎన్పీడీసీఎల్ పరిధిలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. 82 అసిస్టెంట్ ఇంజినీర్లు (ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 27 నుంచి దరఖాస్తులు స్వీకర

కుటుంబ వృక్షానికి కనుపించని తల్లి వేరు నాన్న

(19 జూన్ 'ప్రపంచ పితృ దినోత్సవం' సందర్భంగా)

కుటుంబ వృక్షానికి కనిపించే కాండం అమ్మ అయితే కనిపించని తల్లి వేరు నాన్న. కుటుంబాభివృద్ధి యంత్రానికి ఇం'ధనం' నాన్న. సంతానాభివృద్ధికి మార్గదర్శి, విలక్షణ కథానాయకుడు నాన్న. కుటుంబ గౌరవ జ్యోతిని ప్రజ్వలకర్త నాన్న. పుస్తకజ్ఞానం లేకపోయినా లోకరీతిని చదివిన మేధావి నాన్న. తన భుజాలు వంశ భారాన్ని మోసే వాహనాలు. కుటుంబ దేహానికి నాన్నే వెన్నెముక. అమ్మతో కలిసి అమృతాన్ని వితరణ చేసే పితృదేవులు నాన్న. నాన్న ఓ ఆత్మీయ నేస్తం, అవసరాల్ని తీర్చే హస్తం. దారితప్పిన పిల్లల్ని సన్మార్గంలో పెట్టి, వారి మనసులో ప్రతినాయకుడైన నాన్న. తన జీవితం కుటుంబానికే రక్షణ కవచం. తండ్రి త్యాగం అనన్య సామాన్యం. పిల్లల కంటికి రెప్ప పిత. బోధనలో గురువు, సాధనలో అనంత శక్తిమంతుడు. నాన్న చెమటే ఇంటి దీపపు చమురు. తడబడినపుడు తనో ఊతకర్ర, బెరినపుడు తనో కొండంత అండ. సన్మార్గ సందేశమే ఆయన అభిమతం. తండ్రి మనసు దూదంత మెత్తన, పాల నురగంత తెల్లన, వన్నెలోకి చల్లన. కుటుంబ లతకు పందిరి నాన్న. ఎదిగే సంతాన మె?క్కలకు తనో త్రీగార్డు. నాన్న శ్వాస కుటుంబ సంక్షేమం. కుటుంబ కాయానికి ప్రాణవాయువు, గాయానికి లేపనం నాన్న. తను కరుగుతూ వెలుగులు చిమ్మే కొవ్వత్తి నాన్న. నాన్న బతుకు కష్టాలమయం, కుటుంబహితం. ప్రేమల ఊట బాయి, అనురాగాల అక్షయపాత్ర నాన్న. తనువు అలిసి సొలిసినా కుటుంబ నవ్వులతో శక్తిని పుంజుకొని బేషరతుగా సర్వస్వం దారబోసే నాన్న జీవితం మహోన్నత ఆదర్శ దీపస్తంభం. పిల్లల పెంపకంలో తనో పరిపాలనాదక్షుడు, అవసరమైతే ఆయనే చండశాసనుడు.

అమ్మ జన్మనిస్తే, నాన్న జీవితపరమార్థాన్ని ప్రసాదిస్తాడు. అమ్మ తొలి అడుగు వేయిస్తే, నాన్న ప్రగతి పథం చూపుతాడు. అమ్మ తొలి పలుకు నేర్పితే, నాన్న జీవిత పాఠాల సుభాషితాలు నూరి పోస్తాడు. నాన్న లేనిదే సంతానం లేదు. కుటుంబ పోషణకే తన జీవితం అంకితం. అమ్మనాన్నల అన్యోన్యతే పిల్లల సుఖసంతోషాల కోవెల. ఆది గురువు అమ్మ అయితే లోకజ్ఞాన బోధకుడు నాన్న. మన జీవితాల్లో నాన్న స్థానం భర్తీ చేయలేని అద్వితీయ, నిరుపమాన పాత్ర. కొడుకులకు తనో దారి దీపం. కూతుర్లకు నాన్నంటేనే పంచప్రాణాలు. నాన్న లేని ఇల్లు గాఢాంధకారం. చీకట్లను పారద్రోలే రవి కిరణమే నాన్న. కుటుంబ పుస్తకంలో నాన్నే అక్షరం. జీవితాక్షరాలకు నాన్నేగా అర్థాలు నింపే జ్ఞానం. నాన్న పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. తండ్రి త్యాగానికి తత్సమానం లేదు. తండ్రి మది సమస్యల సుడిగుండం. తండ్రి కంటికి కునుకు కరువు. తండ్రి తపన హిమవత్పర్వతం. పురుషుడి జన్మకు సంపూర్ణార్థం నాన్న అవడమే. పిల్లల రెక్కలకు ఎగరడం నేర్పే నైపుణ్య జీవి నాన్న. నవ్వుల పరదాల వెనక బాధలను కప్పేసి, కన్నీళ్లను చెమటగా మార్చి తనవారిని గుండెల్లో పెట్టుకొని సాదుకునే నాన్న హృదయం ఎవరెస్టంత ఉన్నతం, సాగరమంత వైశాల్యం. త్యాగానికి నిలువెత్తు సాక్ష్యం తండ్రి.

నాన్న ప్రాధాన్యతను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏటా జూన్ 3వ ఆదివారం, అనగా 19 జూన్ 2022న 'ప్రపంచ పితృ దినోత్సవం' నిర్వహించుట జరుగుతుంది. మన హిందూ సమాజంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండడంతో అమ్మనాన్నల నేతృత్వంలోనే కుటుంబ ప్రగతి రథం కదులుతుంది. కుటుంబ బండికి రెండు చక్రాలుగా అమ్మానాన్నలు నాయకత్వం వహిస్తారు. పిల్లల బతుకు పయనం ఈ బండిలోనే మె?దలవుతుంది. మన సంప్రదాయంలో అనునిత్యం పితృదినోత్సవమే. పాశ్చాత్య దేశాల్లో మాత్రం యవ్వనం ప్రవేశించగానే రెక్కలొచ్చిన బిడ్డలు గూటి నుంచి నిష్క్రమించి స్వతంత్రంగా జీవించడం ప్రారంభిస్తారు. అలాంటి సంస్కృతిలో తండ్రితో కొన్ని క్షణాలు గడపడానికి పితృ దినోత్సవం అనే వేదిక వారికి ఉపయోగపడుతుంది. నేటి భారతీయ యువత ఆధునిక పోకడల పేరుతో అమ్మనాన్నలను అనాధలుగా చేయడం అమానవీయం, ఆక్షేపణీయం. పితృ దినోత్సవం వేదికగా నాన్నకు కృతజ్ఞతలను తెలపడం, పుష్పగుచ్ఛాలను అందించడం, మధుర క్షణాలను సంతోషంగా గడపడం, కానుకలు సమర్పించడం, నాన్న దీవెనలు పొందడం జరుగుతుంది. బాధ్యతల వలలో చిక్కినా, నిబ్బరంగా కనిపిస్తూ, సవాళ్ళను అధిగమిస్తూ, కన్నీళ్లను దిగమింగుతూ, రక్తాన్ని చెమటగా మార్చగల ధన్యజీవి నాన్న. నాన్న రుణం తీర్చుకోలేనిది. నాన్న అయిన తరువాతే నాన్న హృదయం ఆవిష్కృతం అవుతుంది. వృద్ధాప్యంలో నాన్న సంతోషానికి కారణం పిల్లల ఉన్నతి. వృద్ధాప్యంలో నాన్నకు మనందరం కృతజ్ఞతాపూర్వకంగా ఊతకర్రలం అవుదాం. తన రుణాన్ని తీర్చుకునే అవకాశాల్ని నిరంతరం చేజిక్కించుతుందాం. మన ముందు కదిలే దేవతలుగా అమ్మనాన్నలను ఆరాదిద్దాం. నాన్న సంతోషానికి కారణమవుతూ, దీవెనలు పొందుతూ, సదా కృతజ్ఞతలు తెలుపుతూ ఉందాం. నాన్నే హీరో, తను లేని జీవితం జీరో. అమ్మనాన్నలు నిర్మించిన హద్దులు లేని ప్రేమ సామ్రాజ్యంలో స్వేచ్ఛగా, బాధ్యతగా ఎగరడం నేర్చుకుందాం, వారి దీవెనలతో శక్తి నింపుకుందాం. తల్లితండ్రులకు పాదాభివందనాలు సమర్పిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అహ్మదాబాద్‌లోని ధోలేరాలో నూతన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం అభివృద్ధికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం

న్యూఢిల్లీ, జూన్ 18:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన క్యాబినెట్ కమిటీ గుజరాత్ లోని ధోలేరాలో నూతన గ్రీన్ ఫీల్డ్ విమానాశ్ర యం మొదటి దశ అభివృద్ధి పనులను రూ.1305 కోట్ల అంచనా వ్యయంతో 48 నెలల్లో పూర్తి చేయాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

51:33:16 నిష్పత్తిలో ఈక్విటీని కలిగి ఉన్న ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), గుజరాత్ ప్రభుత్వం (జిఒజి) మరియు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ఐసిడిఐటి) లతో కూడిన జాయింట్ వెంచర్ కంపెనీ అయిన ధోలేరా ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కంపెనీ లిమిటెడ్ (డిఐఎసిఎల్) ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది.

ధొలేరా విమానాశ్రయం ధోలేరా స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఆఎఖీ) నుండి ప్రయాణీకులు మరియు కార్గో ట్రాఫిక్‌ను స్వీకరించనుంది మరియు పారిశ్రామిక రంగానికి సేవలందించేందుకు ప్రధాన కార్గో హబ్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఈ విమానాశ్రయం సమీప ప్రాంతానికి కూడా సేవలందిస్తుంది మరియు అహ్మదాబాద్ కు రెండవ విమానాశ్రయంగా పనిచేస్తుంది.

ధోలేరా వద్ద నూతన గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి 80 కి.మీ దూరంలో ఉంది. విమానాశ్రయం 2025-26 సంవత్సరం నుండి పని చేయడానికి ప్రణాళిక చేయబడింది మరియు ప్రారంభ ప్రయాణీకుల రద్దీ ఏటా 3 లక్షల మంది ప్రయాణీకులుగా అంచనా వేయబడింది, ఇది 20 సంవత్సరాల కాలంలో 23 లక్షలకు పెరుగుతుందని అంచనా. 2025-26 నుండి వార్షిక కార్గో ట్రాఫిక్ కూడా 20,000 టన్నులు ఉంటుందని అంచనా వేయబడింది, ఇది 20 సంవత్సరాల కాలంలో 273,000 టన్నులకు పెరుగుతుంది.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 18:ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవాటుగా చేసుకోవాలని యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. యోగాతో మానవ శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్మల్‌లో నిర్వహించిన పాదయాత్రలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటాడుతూ యోగ ద్వారా విద్యార్థులు చురుకుగా ఉంటారని చదువులో కూడా రాణించే అవకాశాలు ఉన్నాయన్నా రు. చిన్నపెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు రోజూ ఒక గంట లేదా అరగంట యోగా చేస్తే శరీరానికి చాలా మంచిదని, చిన్న చిన్న జబ్బులు కూడా యోగాతో ఇట్టే తగ్గిపో తాయన్నారు. రోజుల క్రితం హైదరా బాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సద్గురు జగ్గీ వాసుదేవ్ పాల్గొన్నారని ఆయన 24 దేశాలల్లో 30 వేల కిలోమీటర్ల మేర బైక్‌పై ప్రయాణించారని చెప్పారు. మనిషి శరీరం బాగుంటేనే మనం ఎన్నోరకాల కార్యక్రమలు చేయగలమని అందుకు యోగా తప్పకుండా చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా అడవుల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

పిల్లలపై కోవాక్సిన్ తీరు భేష్- హర్షం వ్యక్తం చేసిన సీఎండీ కృష్ణ

న్యూఢిల్లీ, జూన్ 18:12ఏళ్ల లోపు పిల్లలపై కొవాగ్జిన్ టీకా ట్రయిల్స్ కొనసాగుతున్నాయి. తాజాగా పిల్లల్లో కొవాగ్జిన్ టీకా పనితీరుపై లాన్సెట్ జర్నల్ పరిశోధనలు చేసింది. పిల్లలపై భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బిబిఐఎల్) తయారు చేసిన కోవాక్సిన్ పనితీరు భేష్ అని లాన్సెట్ జర్నల్ ప్రకటించింది. ఇది పిల్లల్లో అత్యంత సమర్థంగా పనిచేస్తుందని వెల్లడించింది. 2 నుంచి 18 ఏళ్ల వారి మీద జరిగిన పరిశోధనల్లో కొవాగ్జిన్? వ్యాక్సిన్ సురక్షితమైనదిగా తేలిందని లాన్సెట్ వెల్లడించింది. కోవాక్సిన్ ఫేజ్ ఎఎ, ఎఎఎ ట్రయల్స్‌లో పిల్లలకు ఈ వ్యాక్సిన్ సురక్షితమైనదని, కరోనాకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని అభివృద్ధి చేస్తుందని నిరూపించబడిందని నివేదిక తెలిపింది. దీనిపై భారత్ బయోటెక్ సంస్థ సీఎండీ కృష్ణ ఎల్ల హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ కృష్ణ ఎల్లా మీడియాతో మాట్లాడుతూ.. పిల్లలకు వ్యాక్సిన్‌ను సురక్షితంగా ఉంచడం చాలా ముఖ్యమనీ, ఈ డేటా పిల్లలకు టీకా యొక్క భద్రతను రుజువు చేసి వారి రోగనిరోధక శక్తిని పెంచుతుందని నివేదించడాన్ని తాము సంతోషిస్తున్నామని తెలిపారు.

పెద్దలు, పిల్లల కోసం సురక్షితమైన, ప్రభావవంతమైన అూఎఎఆ-19 వ్యాక్సిన్‌ను ప్రాథమిక రోగనిరోధకత, బూస్టర్ మోతాదుగా అభివృద్ధి చేయడం ద్వారా మరియు కోవాక్సిన్‌ను సార్వత్రిక వ్యాక్సిన్‌గా మార్చడం ద్వారా మేము మా లక్ష్యాన్ని సాధించామని తెలిపారు.వ్యాక్సిన్‌లను నివారణ చర్యగా ఉపయోగించి నట్లయితే, అప్పుడు మాత్రమే వాటి శక్తిని ఉపయోగించుకోవచ్చుననీ, క్లినికల్ స్టడీలో ఎటువంటి తీవ్రమైన దుష్ప్రభావాలు కనిపించలేదని కంపెనీ తెలిపింది. దుష్ప్రభావాల యొక్క మొత్తం 374 కేసులు నివేదించబడ్డాయి. వాటిలో చాలా వరకు చిన్నవి, ఇవి ఒక రోజులో పరిష్కరించబడ్డాయి. టీకాలు వేసిన ప్రదేశంలో నొప్పి అత్యధిక సంఖ్యలో ఉన్న కేసులు కనుగొనబడ్డాయి. తమ వద్ద 50 మిలియన్లకు పైగా కోవాక్సిన్ డోస్‌లు ఉన్నాయని, అవసరమైతే పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది.ఫేజ్ 2,3 క్లినికల్ ట్రయల్స్?లోనూ పెద్దలతో పోలిస్తే.. పిల్లల్లో 1.7 రెట్లు సమర్థంగా కొవాగ్జిన్ పని చేస్తోందని లాన్సెట్ పేర్కొంది.

సమస్యల పరిష్కారానికి చర్యలు

హైదరాబాద్, జూన్ 18: పట్టణ ప్రగతి కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర కాలనీ, వినోబానగర్‌లో అధికారులతో కలి సి పర్యటించిన ఆయన స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. టీఆర్ఎస్ నాయకులు, జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి ఫుట్‌పాత్‌లపై మట్టికుప్పలను తొలగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాలా కాలంగా కొనసాగుతున్న సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలు వెచ్చించి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పక్షం రోజులుగా చేపడుతున్న పట్టణ ప్రగతి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని అన్నారు. కమలా నెహ్రూనగర్, వినోబానగర్‌లలో కలుషితనీరు. లో ప్రెషర్ సమస్యలను పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు కాడబోయిన నర్సింగ్ ప్రసాద్, టీ.సోమసుందర్, శ్రీధర్‌రెడ్డి, దీన్‌దయాల్‌రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, ఎ. రాజు పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై సీఎం ప్రత్యేక దృష్టి

-ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ

హైదరాబాద్, జూన్ 18:పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడలో నందనంపాటి వెంకయ్య, తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నందనంపాటి వీరాంజనేయులు జ్ఞాపకార్థం ఈసీఐఎల్ సోలీస్ కంటి వైద్యశాల చైర్మన్ నందనంపాటి రామాంజనేయులు సహకారంతో రూ.50లక్షల నిధులతో నిర్మించిన కుషాయిగూడ సరస్వతి శిశుమందిర్ ప్రైమరీ బ్లాక్‌ను ఆయన స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల్‌చారి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతోపాటు విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తుందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు నందనంపాటి రాము సౌకర్యాలు కల్పించడం హర్షణీయమని, బడి, ఆలయాలను అభివృద్ధి చేయడంతోపాటు వేద పాఠశాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయం : ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

పేదల సంక్షేమానికి కోట్లాది నిధులతో నందనంపాటి రాము పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. సరస్వతి శిశు మందిరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని అన్నారు. నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన డిగ్రీ కాలేజీ నిర్మాణంలో సహకరించాలని ఆయన కోరారు. తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల్లో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి, టీఆర్ఎస్ ఢిల్లీ అధికార ప్రతినిధి సముద్రాల వేణుగోపాలచారి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, వైమానికదళ మాజీ అధికారి డాక్టర్ వీఎల్.మృణాళిని ఈతిరాజు, విద్య భారతి దక్షిణ మధ్య క్షేత్రం అధ్యక్షుడు చామర్తి ఉమామహేశ్వర్‌రావు మాట్లాడారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న నందనంపాటి రామును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్రం కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, కుషాయిగూడ ఉన్నత సమితి అధ్యక్షుడు డాక్టర్ కోక నాగమోహన్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, లయన్స్ క్లబ్ వైద్యశాల చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి, డప్పు గిరిబాబు, సారా అనిల్, నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, నాగిళ్ల బాల్‌రెడ్డి, సీసీఎస్ ప్రతినిధి పద్మారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వరి, కార్యదర్శి వినోద్, నాయకులు చల్లా ప్రభాకర్, రెడ్డినాయక్, గంప కృష్ణ, వెంకటేశ్, చంద్రమౌలి, సత్యనారాయణ, బొడిగె ప్రభుగౌడ్, కొమ్ము రమేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో మారిన రూపు రేఖలు

మన బస్తీ - మన బడి, బడి బాటతో సకల వసతులు
జిల్లాలో 214 పాఠశాలల్లో అభివృద్ధి పనులు
అడ్మిషన్ల కోసం తల్లిదండ్రుల బారులు

హైదరాబాద్, జూన్ 18:మన బస్తీ-మన బడి, బడి బాట వంటి రెండు విద్యాభివృద్ధి పథకాల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చింది. ఎన్నడూ ఊహించని విధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 214 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి జిల్లా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటిలో హాలియా, మహబూబియా వంటి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వసతి సదుపాయాలు ఆధునిక హంగులతో కల్పించారు. 2022-23 నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకునే విధంగా స్కూళ్లు అభివృద్ధి చెందుతున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. హాలియా, మహబూబియాతోపాటు బోరబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజ్‌భవన్‌లోని ప్రభుత్వ పాఠశాల వంటి అనేక ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తిగా నిండిపోయాయి. అయినప్పటికీ అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు ప్రభుత్వ స్కూళ్ల ఎదుట బారులు తీరుతున్నారు.

ఇంగ్లీష్ మీడియంలో బోధన

ఈ నెల 13 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయింది. మనబస్తీ-మనబడి పథకంలో భాగంగా 1 నుంచి 8వ తరగతి వరకు అన్ని తరగతులకు చెందిన విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో బోధన మొదలు పెట్టారు. ఈ మేరకు ఇప్పటికే అన్ని స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీలకు ఇంగ్లీష్ మీడియం బోధనపై శిక్షణా కార్యక్రమాలు ముగించారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు నాణ్యమైన విద్యావిధానం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలకు ప్రవేశాలు పొందుతున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 3,000 వరకు కొత్తగా అడ్మిషన్లు నమోదైనట్లు జిల్లా అధికారులు చెబుతున్నారు.

గురుకులాలకు దీటుగా స్కూల్‌ను తీర్చిదిద్దుతాం



రంగారెడ్డి, జూన్ 18: గురుకులాలకు దీటుగా సరూర్‌నగర్ డివిజన్‌లోని విక్టోరియా మెమోరియల్ (వీఎం) హోంను తీర్చిదిద్దుతామని షెడ్యూల్ కులాల శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిలు హామీఇచ్చారు. గురువారం వీఎం హోం పాఠశాలలో రూ.3.58 కోట్లతో పాఠశాల భవన ఆధునీకరణ పనులు, రూ.57.05 లక్షలతో సోలార్‌గ్రిడ్ ఏర్పాటు, రూ.42.30 లక్షల వ్యయంతో ఆధునిక వ్యాయామశాల, క్రీడా ప్రాంగణం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, వీఎం హోంలో సమూలమైన మార్పులలు తీసుకొస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు లేని బాల,బాలికలకు ఆపన్నహస్తం ఇస్తున్న వీఎం హోంకు 120 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని, సువిశాలమైన స్థలం ఉండడం విద్యార్థుల అదృష్టమని, ఈ స్థలాన్ని కాపాడేందుకు పక్కా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అతి పురాతన భవనం, కట్టడాలను కాపాడుకుంటూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పదోతరగతి అనంతరం విద్యార్థులు బయటకు వెళ్లకుండా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వీఎం హోంలో అన్ని సదుపాయాలు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామన్నారు. అనంతరం వీఎం హోంలో ఉత్తమ సేవలందిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, హిందీ పండిట్ లలితాదేవి, ఇంగ్లీష్ టీచర్ మాధురిని మంత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ యోగితారాణా, కర్స్పాండెంట్ లక్ష్మీపార్వతి, సరూర్‌నగర్ సర్కిల్ డీసీ హరికృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ అనితాదయాకర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి బేర బాలకిషన్, అం కిరెడ్డి, పెండ్యాల నగేష్, అరవింద్‌శర్మ, బోయిని మహేందర్‌యాదవ్, రిషి, ప్రత్యూష, సలీం పాల్గొన్నారు.

ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణలు చెప్పి పదవి నుంచి దిగిపోవాలని : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జూన్ 18: ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణలు చెప్పి పదవి నుంచి దిగిపోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. అగ్నిపథ్ విధానం తీసుకొచ్చి దేశరక్షణతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంజీఎం దవాఖాన వద్ద రాకేశ్ మృతదేహాని మంత్రి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మోదీ రైతులకు క్షమాపణలు చెప్పినట్లే యువతకూ చెప్పాలన్నారు. అగ్నిపథ్ ఆందోళనల్లో రాకేశ్ మృతిచెందడం చాలా బాధాకరమని వెల్లడించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. సైన్యంలో ఔట్‌సోర్సింగ్ విధానం తీసుకురావడం దారుణమని విమర్శించారు.

సైనికులను చంపి భావోద్వేగాలతో గెలవాలని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. మోదీ విధానాలతో దేశం ఇప్పటికే నాశనమైపోయిందని చెప్పారు. ప్రతిరంగాన్ని ప్రైవేటీకరించి, అమ్మేస్తున్నారని వెల్లడించారు. అనేక ప్రజావ్యతిరేక విధానాలతో రైతులకు తీవ్ర నష్టం చేశారని విమర్శించారు. బీజేపీ నేతలు రెచ్చగొట్టేలా మాట్లాడితే తరిమికొడుతామని హెచ్చరించారు. అగ్నిపథ్‌ను రద్దు చేసేవరకు పోరాడుతామని చెప్పారు.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
రాజా వాసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
పుస్తకావిష్కరణ & గజల్ గాన సభ
సుప్రసిద్ధ గజల్ కవయిత్రి భాషా పరిశోధకురాలు
రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి రాసిన
'వరాళి' తెలుగు గజళ్ళ సంపుటి ఆవిష్కరణ
రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి ప్రొఫైల్
రాజా వాసిరెడ్డి ఫౌండేషన్
సభాధ్యక్షులు
గౌ. కళారత్న దిక్కి కృష్ణ
ముఖ్య అతిథి/ పుస్తకావిష్కర్త
గౌ. పర్వతి కొలకలూరి జానకి
గౌరవ అతిథి
గౌ. మామిడి హరికృష్ణ
విశిష్ట అతిథి
గౌ. జవహర్‌లాల్ లవాడియా
మాస్టర్ అతిథి
గౌ

"ఈ నవలలో ఎన్నో పాత్రలు. కొన్ని సజీవ పాత్రలు. మరికొన్ని మాజీ ప్రధాని పీ.వీ. రాసిన 'లోపలి మనిషి' నవలలోలాగ సజీవ పాత్రలను కలగా పులగం చేసిన చిత్రణ. కొన్ని ఊహాత్మక పాత్రలు. కొన్ని ఆదర్శ పాత్రలు. వీటిక్కూడా మూలరూపాలు... లేకపోలేదు" అని రచయిత బి.యస్. రాములు అన్నారు. ఆలోచింపజేసి, చైతన్య పరచే ఈ 'చూపు' నవలను ప్రతిరోజు నేటినిజం పాఠకులకోసం...

– సంపాదకులు.

రమ్య





– బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త
తొలి ఛైర్మన్, బీసీ కమిషన్, తెలంగాణ రాష్ట్రం
సెల్: 8331966987

15

ప్రొఫెసర్ లక్ష్మీపతి కొడుకు రాజశేఖర్ యుఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కుదురుకున్నాడు. న్యూజెర్సీలోని ఎడిసన్ ప్రాంతంలో రమ్య, రాజశేఖర్ కిరాయికి ఉంటున్నారు.

న్యూజెర్సీలో చాలా మంది ఇండియన్స్ కనబడతారు. తెలుగు వాళ్లు ఎడిసన్ ప్రాంతంలో ఎక్కువ మంది కనిపిస్తారు. ఇండియన్ స్టోర్స్ కూడా అక్కడే ఎక్కువ. ఇండియాలో దొరికేవన్నీ మార్వాడీ, గుజరాతీ, పాకిస్థానీ వాళ్లు పెట్టిన మార్కెట్లలో లభిస్తాయి. ఈ మధ్య మాల్స్‌లో కూడా ఈ ఇండియన్స్‌కు అవసరమైన అన్నీ పెట్టడం ప్రారంభించారు.

రమ్య డిపెండెంట్ వీసాపై యుఎస్‌లో ఉండడం వల్ల ఏ ఉద్యోగం చేయడానికి వీల్లేదు. పార్ట్‌టైమ్ పని కూడా చేయడం వీలు కాదు. ఇంటర్నెట్‌లో ఇంటికి సంబంధించిన లెక్కలు, రాజశేఖర్‌కు సంబంధించిన ఈ మెయిల్స్ చూస్తూ యుఎస్‌ఎలో తెలిసిన వారికి ఫోన్‌లు చేస్తూ, ఛాటింగ్ చేస్తూ కాలం గడుపుతోంది.

తల్లిదండ్రుల పెంపకం, బంధనాల నుండి బయటపడి ఒక్కసారిగా అమెరికాలో పడడంతో రమ్యకు అందుబాటులోకి వచ్చిన స్వేచ్ఛ ఊహాతీతంగా ఉంది. ఆనందంగా ఉంది. ఉల్లాసంగా ఉంది. ప్రతిదీ కొత్తగా వింతగా, అద్భుతంగా, ఆకర్షణీయంగా, ఆదర్శనీయంగా కనపడుతోంది.

అమెరికన్స్ పరిచయం లేకపోయినా ఎదురైన వారికల్లా హాయ్ అంటూ పలకరిస్తూ పోవడం ప్రత్యేకంగా కనపడుతోంది.

ఉదయం ఆరింటికే లేచి వంట చేస్తుంది రమ్య. ఇద్దరూ కలిసి టిఫిన్ చేస్తారు. రాజశేఖర్‌కు మధ్యాహ్నానికి బాక్స్ కట్టిస్తుంది రమ్య. ఆ తర్వాత ఇండియా నుంచి తెచ్చుకున్న సీడీలు వేసుకొని పాత సినిమాలు, కొత్త సినిమాలు చూస్తూ గడిపేస్తుంది. కాసేపు ఇంటర్నెట్ చూస్తుంది. ఒంటిగంట సమయానికి రాజశేఖర్ ఫోన్ చేస్తాడు అన్నం తిన్నావా అని.

అమెరికాలో ఇంట్లో ఉంటే బాగా బోర్ కొడుతుంది. కారు లేకుండా ఎక్కడికి వెళ్లడం వీలు కాదు. ఉన్నది ఒక్కటే కారు. రాజశేఖర్ తీసుకువెళ్తాడు. రమ్యను డ్రైవింగ్ నేర్చుకొని డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటే అప్పుడప్పుడు రమ్య సొంతంగా మాల్స్‌కు వెళ్లవచ్చు అని రాజశేఖర్ ఒత్తిడి చేస్తున్నాడు. ఇండియాలో ఉన్నప్పుడే డ్రైవింగ్ నేర్చుకుంటే ఎంతబాగుండేది అని ఇప్పుడు బాధపడుతోంది రమ్య. ఇండియాలో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటే ఇక్కడ మళ్లీ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం చాలా సులువు. ఇప్పుడు ఇంత స్పీడుగా నడిపే రోడ్ల మీద డ్రైవింగ్ నేర్చుకోవాలంటే భయం.

వారానికి రెండుసార్లు మాల్స్‌కు, ఎగ్జిబిషన్స్‌కి, ఫ్రెండ్స్ దగ్గరికి వెళుతుంటారు రాజశేఖర్, రమ్యలు. శని, ఆది వారాలు రెండు రోజులు సెలవులు. ఒకరోజంతా ఊడ్చుకోవడం, తుడుచుకోవడం, బట్టలు ఇస్త్రీ చేసుకోవడం, మాల్స్‌కు వెళ్లి సరుకులు తెచ్చుకోవడంతో సరిపోతుంది. ఒక రోజు తీరిక దొరుకుతుంది. అప్పుడప్పుడు న్యూజెర్సీ నుండి న్యూయార్క్‌కు వెళుతుంటారు.

న్యూజెర్సీకి న్యూయార్క్‌కు మధ్య హడ్సన్ నది ఉంటుంది. హడ్సన్ నదికి ఇటు వైపు న్యూజెర్సీ, లిబర్టీ స్టాట్యూ. అటు వైపు న్యూయార్క్‌లో మన్‌హటన్, అబ్రహం లింకన్ సెంటర్, న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజ్... పార్క్ పక్కన కుమ్ముతున్న బుల్. అదే కదా.. షేర్ మార్కెట్‌కు చిహ్నంగా మారి పోయింది. 1498లో మొట్టమొదట అక్కడే పశువుల పెంపకం ప్రారంభించా రట. అందుకని స్టాక్ ఎక్ఛేంజ్‌కు ఆ ఎద్దును చిహ్నంగా తీసుకున్నారట.

రమ్య అప్పుడప్పుడు మానసకు, జయకు ఫోన్ చేస్తూ అమెరికా విశేషాలు, వాళ్లాయన రాజశేఖర్ విశేషాలు ఎంతో సంతోషంగా వివరిస్తోంది. జయకు అప్పుడప్పుడు తాను కూడా యూఎస్‌ఏకు వెళ్తే బాగుంటుందని మనస్సు పీకుతోంది. కానీ ఆమె చెప్పిన సౌకర్యాలన్నీ తనకు ఇక్కడే లభిస్తున్నాయి. అందరికీ దూరంగా యూఎస్‌ఏకు వెళ్ళి బతకడం దేనికి అని మరోవైపు గుంజాటన.

"సాఫ్ట్‌వేర్ వల్ల, వై2కే ప్రాబ్లం వల్ల మన ఇండియన్స్ లక్షలాది మందికి యుఎస్‌ఎలో నూతన అవకాశాలు వస్తున్నయి. ఈ నూతన అవకాశాలు రాకపోతే నేను కూడా నాన్న తీరుగా ఏ టీచరో, లెక్చరరో అయ్యి ఉండే వాడ్ని. అసలు అన్ని ఉద్యోగాలు ఎక్కడ దొరుకుతాయి. ఈ నూతన రంగం ఎదగకపోతే మన ఇండియాలో ఎంతో మంది నిరుద్యోగులుగా ఆత్మహత్యలకు పాల్పడి ఉండే వాళ్లు. మన దగ్గర టీచర్ పోస్టులు, పోలీసు ఉద్యోగాలు తప్ప ఏ ఉద్యోగాలు దొరుకుతయి. విదేశీ ద్రవ్యం కోసం మనలాంటి వాళ్లు ఇండియాకు పంపిస్తుంటే ఇండియా గవర్నమెంటు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ తీసుకుంటున్నది... అని రాజశేఖర్ చెప్పుంటడు." అంది రమ్య.

"జయా! యూఎస్‌ఏలో ఎంత హాయిగా వుందో! మన గురించి ఎవరూ పట్టించుకోరు. వీకెండ్స్‌లో ఎంతో ఎంజాయ్ చేయవచ్చు. ఇక్కడి రోడ్లు ఎంత విశాలమో తెలుసా?" అంటూ పూసగుచ్చినట్లుగా వర్ణించింది రమ్య.

రమ్య మాటలు వింటున్న కొద్దీ యూఎస్‌ఏలోని సుఖాలతో పాటు లోపాలు కూడా తెలిసి వచ్చాయి జయకు.

మానసకు మాత్రం యూఎస్‌ఏకు వెళ్ళడం ఒక ఆదర్శంగా ఊరిస్తూనే ఉంది. రమ్య జయను, మానసను యూఎస్‌కు రమ్మని అప్పుడప్పుడు ఆహ్వానిస్తోంది.

జయ నవ్వి "యూఎస్‌కు ఎందుకే?" అని అడిగింది.

"హాయిగా, స్వేచ్ఛగా బతకడానికి, సంపాదించడానికి, ఎంజాయ్ చేయడానికి" అంది రమ్య.

"అవి ఇక్కడ దొరకవా?"

"దొరకవు"

"రమ్యా! నాకైతే యూఎస్ అంటే నీలాగా ఆకర్షణ లేదులేవే. అయితే ఒకసారి చూసి వస్తే బాగుంటుందనిపిస్తుంది. కానీ మీలాగా అక్కడే ఉండిపోవాలని లేదు. నిత్యం పరుగు, మన బట్టలు మనమే ఉతుక్కోవాలె. మన ఇల్లు మనమే ఊడ్చుకోవాలె, తుడుచుకోవాలె. మన వంట మనమే చేసుకోవాలె. మన కారు మనమే నడుపుకోవాలె. పని మనుషులను పెట్టుకుంటే మన సంపాదన చాలదు. నువ్వు చెప్పే సంపాదన, ఎంజాయ్‌మెంట్ ప్రకారం చూసినా నాకు ఇక్కడే బాగుంది. నలుగురు పనిమనుషులున్నరు. కారు డ్రైవర్ ఉన్నడు. ఎంతో తీరిక. నేను ఉద్యోగం చేయాల్సిన పనే లేదు. డ్రైవర్‌కు చెప్తే మార్కెట్ నుండి అన్నీ తెచ్చిస్తడు. నేను ఊరికే ఉండలేక రీసెర్చ్‌లో జాయిసయిన. కారు డ్రైవింగ్ నేర్చుకున్న. అవసరమైనప్పుడు సొంతంగా కారు నడుపుకుంటున్న. రమ్యా! నాకు ఇక్కడ లేనిదేమిటి? అక్కడికి వస్తే ఒరిగేదేమిటి?" రమ్య పట్ల కాస్త అసూయగా వున్నప్పటికీ తనను తాను సమర్ధించుకుంది జయ.

రమ్య ఆ మాటతో చిన్నబుచ్చుకుంది. చర్చకు దిగింది రమ్య.

"అవును. నువ్వు పెట్టి పుట్టినవే. మీ తాతలు తరతరాలుగా సంపాదించి కూడ బెట్టిన్రు. భాస్కర్ అంకుల్ నీకు అన్నీ సిద్ధం చేసి పెట్టిండు. ఇండియాలో మాకు మీలాగా, మీ నాన్న లాగా ఎదిగే అవకాశాలు ఎక్కడివే? మీలాంటి కొందరే పారిశ్రామికవేత్తలుగా, సంపన్నులుగా ఎదుగుతరు. మాలాంటోళ్లు ఇండియాలో ఉంటే మీలాంటోళ్లు పార్ట్‌టైమ్ జాబ్‌లకు తీసుకొని వెట్టిచాకిరీ చేయించుకుంటరే... ఇండియాలో ఉంటే మేం ఇంత సుఖంగా, ఆనందంగా బతికే వాళ్లమేనా? అందరూ మీలాగా పారిశ్రామిక వేత్తలుగా ఎదగడం సాధ్యమా? కోట్లాది మంది ఎంత చదువుకున్నా ఎవరి వద్దనో ఉద్యోగం చేయాల్సిందే. కాదంటావే?" అంది రమ్య.

"రమ్యా! నువ్వు అన్నది నిజమే అనుకో! నాకు ఇక్కడ అన్నీ ఉన్నయి. ఇక్కడ లేని వాళ్ళే అక్కడికి పోతరు అని నువ్వు ఒప్పుకున్నట్టే కదనే... ఇంతకూ మీరిద్దరు కలిసి ఏడాదికి ఎంత సంపాదిస్తరే? ఎంత మిగులుస్తున్నరే?" నిలదీస్తున్నట్టుగా నవ్వుతూనే అడిగింది జయ.

లక్షల రూపాయలు అని జవాబు చెప్పింది రమ్య. ఆ మాటకు జయ నవ్వుకుంటూ అడిగింది.

"రమ్యా! ఎంత జీతం వస్తుందనేది కాదే. ఖర్చులు పోగా నెలకు ఎంత మిగిలిస్తున్నరే? ఇండియాకు ఎంత పంపిస్తున్నరే?"

"జయా! నెలకు వెయ్యి డాలర్లు. అంటే యాభై వేల రూపాయలు. ఏడాదికి ఆరు లక్షలు తక్కువ కాకుండా ఎనిమిది లక్షల దాకా సేవ్ చేస్తున్నం. ఇక్కడ ఒక ఇండిపెడెంట్ హౌస్ తీసుకున్నం. కారు తీసుకున్నం. వీటికి మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్ పోంగ ఇంతే మిగుల్తుంది."

"రమ్యా! మొన్న బలార్షాలో పది నెలల కాంట్రాక్టులో అన్నీ పోను యాభై లక్షలు మిగిలినయి. ఆ వర్క్ నిజానికి ఏడు నెలల్లోనే కంప్లీట్ అయ్యింది."

జయ మాటతో రమ్య నోరు తెరిచింది.

"జయా! నువ్వన్నట్టు మీకు అక్కడ మంచిగనే వుందే. మాకు మీలాగా ఇండియాలో సంపాదించడానికి వీలులేదు. కాంట్రాక్టులు ఇప్పించే రాజకీయ నాయకత్వం లేదు. అందర్నీ మేనేజ్ చేస్తూ కాంట్రాక్టులో సంపాదించుకొనే ఓపిక, నైపుణ్యం లేదు. అందుకే ప్రశాంతంగా బతకాలని ఇక్కడి దాకా వచ్చింది నిజమేనే" అంది రమ్య.

"రమ్యా! నిజం ఒప్పుకున్నవే. ఇక్కడ బతకడం చాతకాని వాళ్ళు, బతకలేని వాళ్ళు ఎక్కడికైనా పోతరు. నాకేం అవసరమే? ఎక్కడకో పోయి బతకడానికి? రమ్యా! నువ్విప్పుడు ఎదుగుతున్న ఎగువ మధ్య తరగతి. మాది తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం. మరింత ఎదగాలంటే ఇక్కడే సాధ్యం. అక్కడ యూఎస్‌ఏలో ఇంతకన్నా ఎక్కువ ఎవరు సంపాదించినా పాలితులే తప్ప పాలకులు కాలేరు. అక్కడ ఎంప్లాయిగా బతకాలె. ఇక్కడ ఎంత తక్కువ సంపాదించినా ఎంప్లాయర్‌గా కూలీలు, మేస్త్రీలు, సూపర్‌వైజర్లు, ఇంజనీర్లు, డ్రైవర్లు... ఎందరో టీచర్లు, లెక్చరర్‌లు, మేనేజర్లు.. వందల మందికి పని చూపే వాళ్ళుగా బతకగలుగుతున్నం. మీరు ఎంప్లాయీస్‌గా ఎంత సంపాదిస్తేనేమి? ఎంప్లాయర్‌గా ఎంత తక్కువ సంపాదిస్తేనేమి? మాకుండే గౌరవాలు, సౌకర్యాలు, సమాజంలో పరపతి మీరు అక్కడ ఎంత సంపాదించినా ఉంటుందా?" జయ సీరియస్‌గానే ప్రశ్నించింది. రమ్య ఊ కొడుతూ ఉండిపోయింది.

"రమ్యా! పాలకులు వలసపోరు. పాలితులే వలస పోతరే." మళ్లీ అంది.

"అట్లేం కాదే. వందల సంవత్సరాల నుంచి మన దేశానికి ఆర్యులు, గ్రీకులు, అలెగ్జాండర్ మొదలుకొని ముస్లింలు, మధ్య ఆసియా నుండి ఎంతో మంది మన దేశానికి వలస రాలేదా? మన దేశం సంపన్నంగా ఉండడం వల్ల దాన్ని తీసుకుపోదామని కాదా? ఎవరూ ఎడారి మీదికి వలసపోరు కదా? అందువల్ల మన ప్రాంతానికి వలసవచ్చినప్పుడు వాళ్లు ఏదో ఒకటి తీసుకుపోదామనే వస్తరు. అయితే మన అమాయకత్వం, బలహీనతలు, సహృదయత చూసి యుద్ధాలు చేసి రాజ్యాలు స్థాపించుకున్నరు. ఇతర ప్రాంతాల వాళ్లు మన ప్రాంతానికి వచ్చి మన మీదనే అధికారం చెలాయించడం లేదా? చెప్పవే" అంది రమ్య.

"ఓకే! నువ్వన్నది నిజమేనే. అయితే ఇప్పుడు యుఎస్‌ఎలో మీలాంటి వాళ్లకు అలాంటి సీన్ లేదులేవే. అందుకే రెండు ప్రపంచ యుద్ధాలు చూసిన దేశాలు పాస్‌పోర్టులు, వీసాలు అన్నీ పకడ్బందీగా ఏర్పాటు చేసుకున్నరు".

రమ్య సామాజిక స్వభావాలను ఎంచుతూ తనను తాను సమర్ధించు కుంది. "జయా! పాలకులది విస్తరణ స్వభావం. పాలితులది పొట్టకూటి అవసరాలు లేవే. ఇండియాలో నీలాగా బతకలేకనే... మేం యుఎస్‌ఎకు వచ్చింది నిజమే. నీలాగా ఆస్తులు, పరిశ్రమలు, భూములు, సంపద ఉంటే నేను కూడా నీతీరే మాట్లాడుతుంటి." అంటూ రాజీ పడిపోయింది రమ్య. జయ మాటలతో రమ్య గర్వం కాస్త అణచుకొని అమెరికా అభివృద్ధి గురించి, ఉదాత్త వ్యక్తిత్వాల గురించి, ఇండియాలోని ఓర్వలేని కుత్సిత స్వభావాల గురించి చెప్పుకుంటూ వచ్చింది. అమెరికాలో దొరికే సామాజిక గౌరవం, సమానత్వం ఇండియాలో ఎలా సాధ్యం అంటూ ప్రశ్నించింది.

'తాము యుఎస్‌ఎలో ఎంత సుఖపడుతున్నా పాలితులమే కదా' అని తెలిసినప్పటికీ తన బెట్టు, గర్వం సడలనియ్యదు. అయితే ఈ ఆలోచనల వైరుధ్యం, సాంస్కృతిక, ఆర్థిక, వైరుధ్యం వారి స్నేహాలకు అడ్డంకి కాలేదు.

రమ్య కొత్త టెక్నాలజీ వచ్చిందంటూ 'ఆర్గనైజర్' అని పిలిచే క్యాలిక్‌లేటర్, ఫోన్ నెంబర్లు రికార్డు చేసుకునే పరికరం పది దాకా ఇండియాకు మానస పేరిట పంపించింది. మానస తానొకటి తీసుకొని జయకు, మనోజ్‌కు, కాంట్రాక్టర్ భాస్కర్‌కు, తండ్రి ప్రిన్సిపాల్ రామచంద్రయ్యకు, ప్రొఫెసర్ లక్ష్మీపతికి, ఆర్డీవో వెంకటేశంకు, ఎంఈవో సత్తయ్యకు అందించింది. మామయ్య ప్రొఫెసర్ లక్ష్మీపతికి, తండ్రి ఎంఈవో సత్తయ్యకు పది పంపించిన్నని చెప్పవద్దని అందుకే నీకు పంపిస్తున్న అన్నది రమ్య.

నవంబర్‌లో ఎవరో వెల్తుంటే వారితో సకినాలు, గారెలు (ఆంధ్రాలో చెక్కలు), గరిజెలు (ఆంధ్రాలో కజ్జికాయలు) చేసి పంపుమని రమ్య తల్లి అనురాధకు ఫోన్ చేయడంతో అనురాధ వారం రోజులు కష్టపడి 20 కిలోలు సకినాలు చేసింది. సంక్రాంతికి కూడా మళ్ళీ మళ్లీ చేసుడు కుదరదని ఒకేసారి పని పెట్టుకుంది. సంక్రాంతికి ముందు ఓ రెండు కిలోలు మళ్లీ చేసుకుంటే చాలనుకుంది. అన్నీ కలిసి ఓ పది కిలోలు చిన్న చిన్న ప్యాక్‌లు చేసి, కొన్ని మామిడికాయ, నిమ్మకాయ, చింతకాయ, టమాట పచ్చల్లు, కిలో చింతపండు, పావు కిలో కారంపొడి ప్యాక్ చేసి రడీ చేసింది అనురాధ. అవిచూసి అమెరికా వెల్లేవాల్లు బెంబేలెత్తిపోయారు. ఐదు కిలోలకన్నా ఎక్కువ తీసుకపోలేను అని చెప్పలేక చెప్పారు. చివరికి తొమ్మిది కిలోలమేరకు అలా ఇలా పట్టించారు. సగం సరుకు ఇక్కడే ఉండిపోయింది. అనురాధ చాలా బాధపడింది.

"ఆంటీ! ఒక సూట్‌కేస్‌లో 30-35 కిలోలకన్నా ఎక్కువ తీసుకపోనివ్వరు. నా సామానుకన్నా మీలాంటివాల్ల సామానే ఎక్కువయి పోయింది. సారీ ఆంటీ ఏమీ అనుకోవద్దు" అంటూ బతిమాలా డారు.

రమ్య ఫోన్ చేసినప్పుడు తల్లి అనురాధ అదే విషయం బాధపడుతూ చెప్పింది. "సర్లే అమ్మా... మల్ల చేసినప్పుడు ఎవరన్నా వస్తె పంపిద్దువు. లేకపోతే కొరియర్‌లో పంపు" అని సముదాయించింది.

ప్రపంచ వాణిజ్యసంస్థ 12వ మినిస్టీరియల్ సదస్సులో వ్యవసాయంపై జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 18:కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి పియూష్ గోయల్ , జెనీవాలో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ 12 వ మినిస్టీరియల్ సదస్సులో వ్యవసాయంపై ఈ రోజు జరిగిన సమావేశంలో చేసిన ప్రకటన పాఠం ఇలా ఉంది.

"మనం సంప్రదింపులలో ఉన్న అత్యంత కీలక అంశాలను చర్చిస్తున్నాము. వీటిప్రభావం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిప్రజల జీవితాలపై ప్రత్యక్షంగా ఉంటుంది. వర్ధమాన దేశాలలో వ్యవసాయం అనేది చాలామంది రైతులకు, రైతు కూలీలకు కేవలం జీవనాధారం మాత్రమే కాదు, ఇది వారి ఆహారభద్రతకు, పౌష్టికాహారానికి ఎంతో కీలకమైనది.అంటే ఇది వర్ధమాన దేశాల అభివృద్ధికి అక్కడి ప్రజల అభివృద్ధికి కీలకమైనది.

కోవిడ్ -19 మహమ్మారి, ప్రస్తుత భౌగోళిక పరిస్థితుల వల్ల తలెత్తిన ఆహార సంక్షోభం వల్ల చాలా దేశాలుతీవ్ర ప్రభావానికి గురయ్యాయి. ఈజిప్టు, శ్రీలంకనుంచి నా మిత్రులు దీనిని గురించి నిన్న మాట్లాడారు, ముసాయిదా ప్రకటనలు, పరిశీలనలో ఉన్న నిర్ణయాలు వారి దేశాలలో ఆహారం అందుబాటు మెరుగుపడడానికి తోడ్పడుతుందేమో చూడాలి.అయితే ఈ ఇద్దరు సభ్యులు ముసాయిదా ఆహార భద్రతా ప్రకటనతో ఏకీభవించలేదు. అయితే వీరు పబ్లిక్ స్టాక్ హ్యాల్డింగ్ అంశంపై అత్యవసర, శాస్వత పరిష్కారానికి పిలుపునిచ్చారు.తాత్కాలిక పరిష్కారాలు ఆయా దేశాలకు పనికి వచ్చే స్థితిలో మనం లేము. పబ్లిక్ హోల్డింగ్‌కు సంబంధించిన శాస్వత పరిష్కారం 9 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంది. దీనిని ఒక కొలిక్కి తేచ్చే ప్రయత్నాలను ముగింపు దశకు తీసుకురాలేదు.ఇండియా ఆహార కొరతగల దేశం నుంచి , ఆహార సమృద్ధిగల దేశంగా రూపుదిద్దుకున్న అనుభవం ఉంది. ఈ స్వయం సమృద్ధి సాధించడం వెనుక మా ప్రభుత్వ అందించిన సబ్సిడీలు, అది పోషించిన పాత్ర కీలకమైనవి. అందువల్ల మేం నడిచి వచ్చిన మార్గం, మా అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మేం వర్ధమాన దేశాలు, ఎల్‌డిసి ల తరఫున సమష్టిగా పోరాడుతున్నా. ఇక ఉరుగ్వే రౌండ్ నుంచి ఇప్పటివరకు జరిగిన దానిని చూడండి. 1985-86 నుంచి 1994 వరకు 8 సంవత్సరాల సుదీర్ఘ చర్చల అనంతరం మారకేష్ ఒప్పందం జరిగిన తర్వాత డబ్ల్యు టిఒ ఏర్పడింది. వ్యవసాయం ఎప్పుడూ తగిన ప్రాధాన్యత పొందడంలేదు. అసమతుల్యతతో కూడిన ఫలితాలు, భారీ సబ్సిడీలు మంజూరు చేసి మార్కెట్ లను గాడితప్పిస్తూ, తమ సబ్సిడీలను రాబట్టుకోగలిగారు. ఇలాంటి పరిస్థితి అప్పట్లో ఉండేది. ఈ అవకాశం ఇతర దేశాలకు లేకుండా పోయింది. వర్ధమాన దేశాలు తమ సామర్థ్యం మేరకు పురోగమించి తమ ప్రజలకు సుసంపన్నత తెచ్చిపెట్టే పరిస్థితి లేకుండా ఉండింది.

మనం చర్చిస్తున్నవి అభివృద్ధి చెందిన దేశాలకు ఎక్కువగా నరిపడే నిబంధనలకు సంబంధించిన ఒప్పందాలు. ఇవి వారి సామాజిక ఆర్థిక స్థితిగతులకోసం పనిచేస్తాయి. ఇది అభివృద్ధి చెందిన ప్రపంచం ఎక్కువ పొందడానికి వీలు కల్పిస్తుంది. వర్ధమాన దేశాలను వేస్తున్న ప్రశ్నలు సరైనవి కావు. ఇవి 35 సంవత్సరాల కింద ఉన్న పరిస్థితులకు సంబంధించినవి. ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, మారుతున్న పరిస్థితులు , వీటన్నిటితో 86లో ఉన్న పరిస్థితులలోనే ఇవి ఉండి పోయాయి., ఇవాళ మనం వాటి ఫలితాలను అనుభవిస్తున్నాం.

ఈ రోజు ఇంతకుముందు నా ప్రస్తావనలో ,ఫిషరీస్‌లో మళ్లీ ఇలాంటిదే చేయాలని కోరుతున్నామని గదిలోని మా ఇతర స్నేహితులను హెచ్చరించడానికి మాత్రమే నేను దీనిని ప్రస్తావించాను.

11 డిసెంబర్ 2013 నాటి మంత్రుల స్థాయి సమావేశం ఒక నిర్ణయం తీసుకుంది. నిర్ణయం తీసుకుంది అనే పదాన్ని నేను పునరుద్ఘాటిస్తున్నాను.

శాస్వత పరిష్కారం కోసం 11వ మంత్రుల స్థాయి సమావేశంలో తగిన తీర్మానం చేయడానికి, ఇందుకు చర్చలకోసం ఒక తాత్కాలిక యంత్రాంగం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఖరారు చేయడం జరిగింది. మనం అందరం దీనిపై అంగీకారం తెలిపాం.

అభివృద్ధి చెందిన దేశాలతో సులభతర వాణిజ్య ఒప్పందానికి బదులుగా దీనినిచేపట్టాము. ఈ విషయంలో మనం రాజీ పడ్డాము, వారి వాణిజ్య సులభతర ఒప్పందంపై అంగీకారం తెలిపాం. పబ్లిక్ స్టాక్‌హోల్డింగ్‌కు శాశ్వత పరిష్కారం కోసం సిద్ధపడ్డాము.

8 వ పేరా ప్రకారం, శాస్వత పరిష్కారం సాధనకు తగిన సూచనలు చేసే ఉద్దేశంతో వ్యవసాయంపై ఏర్పాటైనకమిటీలో ఒక కార్యాచరణకార్యక్రమాన్ని చేపట్టేందుకు సభ్యులు అంగీకరించారు. పేరా 9 ప్రకారం11వమంత్రుల సమావేశం నాటికి మించకుండా ఈ వర్క్ ప్రోగ్రాంను ముగించేందుకు సభ్యులు కట్టుబడి ఉండాలి. పేరా 10 ప్రకారం, 10 వ మినిస్టీరియల్ సదస్సుకు వర్క్ ప్రోగ్రాంపై పురోగతిని జనరల్ కౌన్సిల్ రిపోర్టు చేయాలి. నేను మీకు దీనిని ఎందుకు గుర్తుచేస్తున్నానంటే,

మేము ఈ సమస్యపై మరోసారి చర్చలు ప్రారంభించాలని మనకు సూచించడం జరిగింది, ఇది 28 నవంబర్ 2014 జనరల్ కౌన్సిల్ డాక్యుమెంట్‌లో పునరుద్ఘాటించబడింది , అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆహార భద్రత ప్రయోజనాల కోసం పబ్లిక్ స్టాక్‌హోల్డింగ్ ఉంటుందని అది ఫైనల్ అని పేర్కొంది.

వాస్తవానికి, 2015లో కూడా 10వ సెషన్‌లో జరిగిన మంత్రుల స్థాయి సమావేశం, 2014 జనరల్ కౌన్సిల్ నిర్ణయాన్ని పునరుద్ఘాటించాలని నిర్ణయించింది . ఈ నిర్ణయాన్ని అంగీకరించడానికి ,ఆమోదించడానికి అన్ని సమిష్టి ప్రయత్నాలను చేసే కార్యకలాపాలలో నిర్మాణాత్మకంగా పాల్గొనడానికి మంత్రుల స్థాయి సదస్సుఅంగీకరించింది.

నేను దీనిని ఆవేదనతో చెబుతున్నాను. మనం ఇప్పటికే 12 వ మంత్రుల స్థాయి సమావేశంలో ఉన్నాం. ఇది కూడా ఆలస్యంగా జరుగుతున్న సమావేశం.సాంకేతికంగా చూసినపుడు, ఇప్పటికే 13 వ సమావేశం జరగవలసి ఉంది. అయినా మనం ఇప్పటికీ శాస్వత పరిష్కారాన్ని ఖరారు చేయాల్సి ఉంది. ఇది సాధ్యమేనని నేను అనుకుంటున్నాను. మనకు పటుతరమైన యంత్రాంగం ఉంది. తగిన డాక్యుమెంట్లు ఉన్నాయి.దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోవచ్చు. దీనితో మనం సంబంధిత కీలక అంశానికి సంబంధించిన పరిష్కారానికి ముగింపు పలకవచ్చు

డబ్లు.టి.ఒ అనేది వాణిజ్యానికి సంబంధించిన సంస్థ . అయితే వాణిజ్యానికంటే ముందు ఆకలి అంశాన్ని గుర్తుంచుకోవాలి. ఖాళీ కడుపుతో వాణిజ్యమార్గం పట్టలేరు.

12వ మంత్రుల స్థాయి సమావేశం దిశగా, 80 కి పైగా దేశాలు పబ్లిక్ స్టాక్ హోల్డింగ్ అంశానికి ముగింపు పలికేందుకు , ఆహార అభద్రతకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించేందుకు సంఘటితమయ్యాయి.

వ్యవసాయంపై ఒప్పందం (ఎఒఎ) అభివృద్ధి చెందిన దేశాలు , అగ్రిగేట్ మెజర్ ఆఫ్ సపోర్ట్ (ఎఎంఎస్) కింద భారీ సబ్సిడీలను ఇచ్చేందుకు అవకాశం ఇస్తుండడం విచారకరం. దీనికితోడు ఈ సబ్సిడీలు కొన్ని ఉత్పత్తులపై ఏమాత్రం పరిమితిలేకుండా ఉంటున్నాయి. ఇదే వెసులుబాటు ఎల్ డి సిల తోపాటు మెజారిటీ అభివృద్ధి చెందుతున్నదేశాలకు అందడం లేదు.

వాణిజ్య వక్రీకరణ పేరుతో,వర్ధమాన దేశాలు కల్పించే మద్దతుపై వ్యక్తం చేసే భయాందోళనలు అర్థరహితం.

ప్రపంచ వాణిజ్య సంస్థ గుర్తించిన దాని ప్రకారం, వాస్తవానికి దేశీయంగా ఆయా దేశాలు రైతులకు కల్పిస్తున్న వాస్తవ మద్దతు విషయంలో ఎంతో వ్యత్యాసం ఉంది. అభివృద్ధి చెందిన దేశాలకు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మధ్య ఈ వ్యత్యాసం 200 రెట్లు ఉంది. అంటే అభివృద్ధి చెందిన దేశాలు చాలా వరకు వర్ధమాన దేశాలు ఇవ్వగలిగిన దానికంటే 200 రెట్ల కంటే ఎక్కువ మద్దతునిస్తున్నాయి.

ఇదే కాకుండా, కొందరు సభ్యుల, తక్కువ ఆదాయం గల పేద రైతులకు ప్రభుత్వ మద్దతులో వారికి దక్కే చిన్న వాటాను కూడా అందకుండా చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.

వర్ధమాన దేశాలపట్ల ప్రత్యేకంగా, వేరుగా చూడడం మనకు కీలకమైన అంశం. అందువల్ల దీనిని సంప్రదింపుల పరిధికింకి తేవడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

వ్యవసాయంపై ముసాయిదా నిర్ణయాలు ఖర్చుతోకూడుకున్నవి. ఇవి దోహా రౌండ్ నిర్ణాయాలకు అతీతమైనవి. ఇది ఇప్పటివరకు సాధించిన పురోగతిని గుర్తించదు.

చివరగా, ఇండియా , ఆహారనమన్య ను ఎదుర్కొంటున్నదేశాలకు ఆహారాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సానుకూలంగా ఉంటూఉంది. ప్రపంచ ఆహార కార్యక్రమానికి ఎగుమతుల ఆంక్షల నుంచి మినహాయింపులు ఇవ్వాలన్న ప్రతిపాదన విషయంలో, మేం ఈ మినహాయింపులను సమర్ధిస్తాం. మనం ఆహార భద్రత కల్పించే విధంగా జిటుజి లావాదేవీలకు అవకాశంకల్పించాలి. ఇది అంతర్జాతీయంగా, దేశీయంగా జరగాలి.ఇది విశాల దృక్పథంతోసాగాలి. ప్రత్యేకించి ప్రపంచ ఆరోగ్య కార్యక్రమం స్థాయి, ఫండింగ్, ను దృష్టిలో ఉంచుకున్నప్పుడు దాని పరిమితులు దానికి ఉన్నాయి.

ప్రపంచ వాణిజ్య సంస్థ 12 వ మంత్రుల స్థాయి సమావేశంలో పబ్

ఆహ్వానము

స్పందన ఈడి ఇంటర్నేషనల్ ఫౌండేషన్

సౌజన్యంతో...

జలదంకి పద్మావతి మెమోరియల్ ట్రస్ట్

ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

జలదంకి పద్మావతి స్మారక సాహితీ పురస్కార మహోత్సవము

"అర్ధాంగి ప్రత్యేక కథలు"

ప్రముఖ కవి పండితులు

తేది: 19 జూన్ 2022, సమయం: సాయంత్రం 6 గంటలకు

వేదిక: రవీంద్రభారతి, హైదరాబాద్

సాయంత్రం 6 గంటలకు సినీ సంగీత విభావరి

రాత్రి 7 గంటలకు సభాకార్యక్రమం

ముఖ్యఅతిథి :
డా॥ కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్., (విశ్రాంత)
సలహాదారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

సభాధ్యక్షులు :
డా॥ ఓలేటి పార్వతీశం
విశ్రాంత సంచాలకులు, దూరదర్శన్ కేంద్రం, హైదరాబాద్

గ్రంథ స్వీకర్త :
శ్రీమతి లతా రమణ
(డా॥ కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్. (విశ్రాంత) గారి సహధర్మచారిణి)

విశిష్ట అతిథి :
శ్రీ ఆర్. నారాయణమూర్తి
ప్రముఖ సినీ నటులు, నిర్మాత, రచయిత, దర్శకులు

ఆత్మీయ అతిథి :
శ్రీమతి ఈదా నిర్మల
గౌరవ అధ్యక్షులు, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్

గౌరవ అతిథులు :
శ్రీ వంటేరు వేణుగోపాలరెడ్డి, M.Tech.
మాజీ శాసన సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త

శ్రీ గంగలపూడి గిరిధర్ రెడ్డి
ట్రాన్స్‌కో కాంట్రాక్టర్

ప్రత్యేక అతిథులు :
శ్రీ సుద్దాల అశోక్‌తేజ, ప్రముఖ సినీ గేయ రచయిత
శ్రీ ఎం. దివాకర బాబు, ప్రముఖ నాటక, సినీ రచయిత
శ్రీ వై. ఎస్. కృష్ణేశ్వరరావు, ప్రముఖ నాటక, సినీ రచయిత, నటులు
శ్రీమతి అనురాధా ఉమర్జి, ప్రధాన కార్యదర్శి, తెలుగు సినీ రచయితల సంఘం
శ్రీ వి.ఎన్. ఆదిత్య, ప్రముఖ సినీ రచయిత, దర్శకులు
శ్రీ తోట వేణుగోపాల్, ప్రముఖ సినీ రచయిత, దర్శకులు
శ్రీ ఆనంద చక్రపాణి, ప్రముఖ సినీ నటులు
శ్రీ ఆర్.పి. పట్నాయక్ ప్రముఖ సినీ సంగీత దర్శకులు
శ్రీ మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత
శ్రీ పెద్దూరి వెంకట దాసు, ప్రముఖ కవి, కథా రచయిత
శ్రీ దగ్గుమాటి పద్మాకర్, ప్రముఖ కథా రచయిత
శ్రీ రాచకొండ రమేష్, ప్రముఖ మీడియా జర్నలిస్ట్

నాటక, సినీ రంగాలలో నేను రచయితగా ఎదగడానికి నిరంతరం సహకరించిన నా సహధర్మచారిణి జలదంకి పద్మావతి క్యాన్సర్ వ్యాధితో 2018 ఆగస్టులో మరణించారు. నాలాంటి రంగంలో అయినా ఆమెను చూసుకోవాలన్న చిన్న ఆశతో ఆమె జ్ఞాపకార్థం "అర్ధాంగి" కథాసంకలనంతో తొలిప్రతిగా తెలుగు సాహిత్యంలో నిర్వహించిన కథల పోటీలో పాల్గొని, బహుమతులు అందుకొని



అర్ధాంగి కథాసంకలనంలో చోటు దక్కించుకున్న 25 మంది కథా రచయితలకు, రచయిత్రులకు నా అభినందనలు తెలియజేస్తూ ...

నమస్సుమాలతో...
జలదంకి సుధాకర్

అర్ధాంగి

ప్రత్యేక కథల రచయితలు, రచయిత్రులు

సి.హెచ్. శివరాం ప్రసాద్
చంద్రశేఖర అజాద్
కళాగోపాల్
మద్దాలి ఉషాగాయత్రి
రేణుక పెమ్మారు
రోహిణి వంజారి
కేశిరాజు వెంకట వరదయ్య
సింహప్రసాద్
పెండ్యాల అరవింద్
శైలజా మిత్ర
వసుంధర
పన్నాల సాయిశ్రీ పద్మశ్రీ
వడలి రాధాకృష్ణ
శింగంపల్లి గోపాలకృష్ణమూర్తి
గంటి భానుమతి
పెద్దిభొట్ల హైమావతి
పి.వి.ఆర్. శివకుమార్
పుష్పాల కృష్ణమూర్తి
వాడ్రేవు సుందరరావు
రమాదేవి బాలబోయిన
డాక్టర్ చెళ్ళపిళ్ళ సూర్యలక్ష్మి
శరత్ చంద్ర
డాక్టర్ శ్రీదేవి శ్రీకాంత్
చాగంటి ప్రసాద్
సరస్వతి కరవది

కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు బలైపోయిన రాకేష్.. ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

హనుమకొండ, జూన్ 18(నేటినిజం ప్రతినిధి): రాకేష్ మరణానికి కారణమైన కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఎంజీఎం మార్చురీలో రాకేష్ మృతదేహానికి ఆయన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. రైల్వే పోలీస్ కాల్పుల్లో, వరంగల్ జిల్లాకు చెందిన రాకేష్ మరణించాడం తీవ్ర విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు బలైపోయిన బిసి బిడ్డ రాకేష్ కుటుంబానికి టీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తారన్నారు. రైల్వే బలగాల కాల్పుల్లో మరణించిన రాకేష్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు, ఆ కుటుంబంలో అర్హులైన వారికి ఆర్హత మేరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వనున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్లనే రాకేష్ బలయ్యాడని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలను ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ ప్రభుత్వం కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుంది. రాకేష్ మరణం ముమ్మటికి బీజేపీ కేంద్ర ప్రభుత్వా వైఫల్యమే అన్నారు.

అగ్నిపథ్ ను రద్దు చేయాలని సీపీఐ నిరసన

హనుమకొండ, జూన్ 18(నేటినిజం ప్రతినిధి): మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని హన్మకొండ జిల్లా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. హన్మకొండ లోని కాళోజీ విగ్రహం వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు మద్దెల ఎల్లేష్, మండ సదాలక్ష్మి, కొట్టెపాక రవి, కండె నర్సయ్య, ఎం. బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో సాయి ఫిపెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆవుల సుబ్బారావు

అమరావతి, జూన్ 18:సాయి ఫిపెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆవుల సుబ్బారావును ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌పై దాడి వెనుక సుబ్బారావు సహకారం ఉందని భావిస్తూ.. ఆయనను అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులను రెచ్చగొట్టాడనే ఆరోపణలపై గుంటూరు పోలీసులు ఆయనను ఖమ్మం జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి సుబ్బారావును నరసరావుపేటకు తరలించారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌పై ప్రైవేటు అకాడమీల సహకారంతోనే విద్యార్థులు విధ్వంసానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అకాడమీల్లోనే కొంతమంది నిరసనకారులకు షల్టర్ ఇచ్చినట్లు పోలీసులు తేల్చారు. సాయి డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆవుల సుబ్బారావు ఆధ్వర్యంలో ఆర్మీ విద్యార్థులు రైల్వేస్టేషన్‌కి వచ్చినట్లు పోలీసుల విచారణంలో తేలింది. 10 ప్రైవేట్ డిఫెన్స్ అకాడమీలకు చెందిన నిరసనకారులు ఆందోళనలో పాల్గొన్నట్లు పోలీసులు తేల్చారు.

బీజేపీ నాయకులు యువతను రెచ్చగొట్టొద్దు : మంత్రి గంగుల

కరీంనగర్ , జూన్ 18(నేటినిజం ప్రతినిధి): బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ యువతను రెచ్చగొట్టొద్దని, సున్నితమైన అంశాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని రాష్ట్ర బీసీ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పల్లె ప్రగతి ముగింపు సందర్భంగా చింతకుంట గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ జరిగిన ఘటన టీఆర్ఎస్ నాయకులు చేపించారని అంటున్న బండి సంజయ్.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా టీఆర్ఎస్ వాళ్లే చేపించారా అని ప్రశ్నించారు. సున్నితమైన అంశాలపై ఆచితూచి మాట్లాడి సమస్యను పరిష్కారం చేయాలి తప్ప వివాదం చేయొద్దని, మూర్ఖపు మాటలు మాట్లాడొద్దని అన్నారు. చనిపోయిన చనిపోయిన రాకేష్ కుటుంభానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న యువత పై లాఠీఛార్జ్ చేసి తుపాకులతో కాల్చడం దేశంలో మోడీ పాలన ఎలా ఉందో అర్థం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గత సంవత్సరం 2021 మార్చి 5న అఖిల్ పేట లో ఆర్మీ ర్యాలీ నిర్వహించి 15 నెలలు గడుస్తున్నా వారికి ఆర్మీ రాతపూర్వక పరీక్ష నిర్వహించకపోవడం వల్ల యువత నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామిక వాదులు మేధావులు అగ్నిపథ్ ను రద్దు చేయాలని ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యు శ్రీనివాస్, జిల్లా ఉప అధ్యక్షుడు గిట్ల ముకుంద రెడ్డి,నాయకులు అవుల రాజయ్య,చుక్క కుమార్, పోగుల సంపత్,రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

"వే ఫైండింగ్ అప్లికేషన్"పై భారతదేశం మరియు ఐక్యరాజ్యసమితి మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 18:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం..'వే ఫైండింగ్ అప్లికేషన్' పై భారత ప్రభుత్వం మరియు ఐక్యరాజ్యసమితి మధ్య ఒప్పందంపై సంతకం చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. పలాయిన్ డెన్ నేషన్స్ జెనీవాలోని ఐక్యరాజ్యసమితి ఆఫీస్‌లో ఉపయోగించబడుతుంది

ఐక్యరాజ్యసమితి (యూఎన్) అనేది 1945లో స్థాపించబడిన అంతర్జాతీయ సంస్థ. ఇది ప్రస్తుతం 193 సభ్య దేశాలతో రూపొందించబడింది. ఐక్యరాజ్యసమితి వ్యవస్థాపక సభ్య దేశంగా భారత్ ఉంది.

ఐదు భవనాలు మరియు 21 అంతస్తులతో కూడిన జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యూఎన్ ఓజీ), చారిత్రాత్మకమైన పలైస్ డెన్ నేషన్స్‌లో ఉంది. వివిధ సమావేశాలు మరియు సమావేశాలలో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు, పౌర సమాజ సభ్యులు మరియు సాధారణ ప్రజలు యూఎన్ఓజీని సందర్శిస్తారు.

భవనాల సంక్లిష్టత మరియు భారీ భాగస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు మరియు ఇతర ప్రతినిధులకు అన్ని భద్రతా దృక్కోణాలకు కట్టుబడి ప్రాంగణంలోని వారి మార్గాన్ని కనుగొనడంలో సహాయపడే నావిగేషనల్ అప్లికేషన్ యొక్క ఆవశ్యకత ఉంది.

గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్) ఆధారిత యాప్‌లు ఓపెన్ స్పేస్‌లో పనిచేస్తుండగా, మరింత ఖచ్చితమైన ఇన్-బిల్డింగ్ నావిగేషనల్ యాప్ గది మరియు కార్యాలయాలను గుర్తించడంలో సందర్శకులకు సహాయం చేస్తుంది.

'వే ఫైండింగ్ అప్లికేషన్' అభివృద్ధి ప్రాజెక్ట్ 2020లో 75వ వార్షికోత్సవం సందర్భంగా యూఎన్‌కు భారత ప్రభుత్వం నుండి విరాళంగా భావించబడింది. యాప్ అభివృద్ధి విస్తరణ మరియు నిర్వహణ కోసం అంచనా వేయబడిన ఆర్థిక ప్రభావం వి2 మిలియన్‌లు.

ప్రాజెక్ట్ యూఎన్ఓజీ పలైస్ డెస్ నేషన్స్ ప్రాంగణంలో నావిగేషన్‌ను సులభతరం చేయడానికి సాఫ్ట్‌వేర్ ఆధారిత 'వే ఫైండింగ్ అప్లికేషన్' యొక్క అభివృద్ధి విస్తరణ మరియు నిర్వహణను కలిగి ఉంటుంది. యూఎన్ఓజీ ఐదు భవనాలలో విస్తరించి ఉన్న 21 అంతస్తులలోని పాయింట్ నుండి పాయింట్‌కి వారి మార్గాన్ని కనుగొనడానికి ఈ అప్లికేషన్ వినియోగదారులను అనుమతిస్తుంది. యాప్ ఇంటర్నెట్ కనెక్షన్‌తో అండ్రాయిడ్ మరియు ఐఓఎస్ పరికరాలలో పని చేస్తుంది. యాప్ అభివృద్ధిని భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ (డిఓటీ)కి చెందిన స్వయంప్రతిపత్త టెలికాం రీసెర్చ్ ఉ డెవలప్‌మెంట్ సెంటర్ అయిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్)కి అప్పగించారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా యూఎన్‌కు భారత ప్రభుత్వం నుండి గణనీయమైన సహకారం అందించనుంది. ఈ ప్రాజెక్ట్ భారతదేశం యొక్క సాంకేతిక సామర్థ్యాలను హైలైట్ చేయడమే కాకుండా యూఎన్ స్థాయి వేదిక వద్ద దేశం యొక్క ప్రతిష్టను కూడా పెంచుతుంది. ఈ యాప్ యూఎన్‌లో భారతదేశం యొక్క ఉనికిని అనుభూతి చెందేలా చేస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారి మొబైల్‌లలో 'మేడ్ ఇన్ ఇండియా' యాప్ బలమైన సాఫ్ట్‌వేర్ సాంకేతిక నైపుణ్యం రూపంలో దాని సాఫ్ట్ పవర్‌ను ప్రదర్శిస్తుంది.

ఎయిర్ ఇండియా ద్వారా ఎయిర్ ఏషియా ఇండియాలో మొత్తం వాటా కొనుగోలు

న్యూఢిల్లీ, జూన్ 18:కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఎయిర్ ఇండియా ద్వారా ఎయిర్ ఏషియా ఇండియాలో మొత్తం వాటాను కొనుగోలు చేయడాన్ని ఆమోదించింది.

ప్రతిపాదిత కలయిక టీఎస్పీఎల్ పరోక్ష పూర్తి అనుబంధ సంస్థ అయిన ఎయిర్ ఇండియా లిమిటెడ్ (ఏఐఎల్) ద్వారా ఎయిర్ ఏషియా (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (ఎయిర్ ఏషియా ఇండియా) మొత్తం ఈక్విటీ షేర్ క్యాపిటల్‌ను కొనుగోలు చేస్తుంది. ప్రస్తుతం, టీఎస్పీఎల్ ఎయిర్ ఏషియా ఇండియా ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 83.67శాతం కలిగి ఉంది. ఏఐఎల్, దాని పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ (ఏఐఎక్స్ఎల్)తో పాటు, ప్రాథమికంగా (ఏ) దేశీయ షెడ్యూల్డ్ విమాన ప్రయాణీకుల రవాణా సేవ, (బీ) అంతర్జాతీయ షెడ్యూల్డ్ విమాన ప్రయాణీకుల రవాణా సేవ, (సీ) విమానాన్ని అందించే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. భారతదేశంలో కార్గో రవాణా సేవలు (డీ) భారతదేశంలో చార్టర్ విమాన సేవలను అందిస్తోంది. ఎయిర్ ఏషియా ఇండియా అనేది టీఎస్పీఎల్ ఎయిర్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ (ఏఐఐఎల్) మధ్య జాయింట్ వెంచర్, ప్రస్తుతం టీఎస్పీఎల్ 83.67శాతం ఏఐఐఎల్ 16.33శాతం వాటాను కలిగి ఉంది. ఎయిర్ ఏషియా ఇండియా "ఎయిర్ ఏషియా" బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇది క్రింది సేవలను అందించే వ్యాపారంలో నిమగ్నమై ఉంది: (ఎ) దేశీయ షెడ్యూల్డ్ విమాన ప్రయాణీకుల రవాణా సేవ, (బీ) ఎయిర్ కార్గో రవాణా సేవలు (సి) భారత దేశంలో చార్టర్ విమాన సేవలు. ఎయిర్ ఏషియా ఇండియా అంతర్జాతీయ మార్గాల్లో షెడ్యూల్ చేసిన విమాన ప్రయాణీకుల రవాణా సేవలను అందించదు.

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాల అధీకృత సంస్థల మధ్య యువశక్తి రంగంలో సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 18:యువశక్తి రంగంలో కలిసి పనిచేయడానికి షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎఆూ) సభ్య దేశాల అధీకృత సంస్థల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఈరోజు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ దృష్టికి తీసుకు రావడం జరిగింది.

యువశక్తి రంగంలో కలిసి పనిచేయాలన్న అవగాహనకు 17.09.2021న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాలు వచ్చాయి. ఒప్పందంపై భారతదేశం తరఫున కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి సంతకం చేశారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ వ్యవహార అధికార భాషలుగా రష్యన్ మరియు చైనీస్ భాష ఉంటాయి.

యువత, యువజన సంస్థలు (సంఘాలు)ల మధ్య సహకారాన్ని మరింత పెంపొందించి యువజన విధానాలను అమలు చేయడంతో పాటు అంతర్జాతీయంగా యువత మధ్య సహకారం పెంచడం లాంటి అంశాలపై పరస్పర సహకారంతో పనిచేయాలని సభ్య దేశాలు నిర్ణయించాయి. యువతకు వృత్తిపరమైన నైపుణ్యాలు అందించడం, శాస్త్రీయ, సూచన మరియు విధానపరమైన అంశాల మార్పిడి, జాతీయ సంస్థల పని అనుభవం పంచుకోవడం, యువజన ప్రజా సంస్థలకు ప్రోత్సాహం, యువజన విధానాల అమలులో సంబంధం ఉన్న సంస్థలు, సంఘాల మధ్య అవగాహన కల్పించడం, యువతకు సంబంధించిన అంశాలపై పరిశోధన సాగించి, పరిశోధన ఫలాలను పరస్పరం అందించుకోవడం, శాస్త్రీయ ప్రచురణల మార్పిడి, విధ్వంసక కార్యక్రమాల్లో యువత పాల్గొనకుండా చూసే విధంగా కార్యక్రమాలను అమలు చేయడం, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అవసరమైన పరిశోధన సాగించడం, యువత ఉపాధి, శ్రేయస్సు లక్ష్యంగా వ్యవస్థాపకత మరియు వినోద ప్రాజెక్టులను వారికి అందుబాటులోకి తేవడం, ఉమ్మడి ఆర్థిక మరియు వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహించడం, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ యువజన కార్యకలాపాలకు పరస్పర సహకారం అందించే కోవాలని సభ్య దేశాలు నిర్ణయించాయి.

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాల మధ్య పరస్పర విశ్వాసం స్నేహపూర్వక సంబంధాలు, సహకారాన్ని బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరింది. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింతగా పెంచే అంశంలో యువత పాత్ర గుర్తించి, దానికి తగినంత ప్రాధాన్యత కల్పించి, అంతర్జాతీయ అనుభవం ఆధారంగా యువత మధ్య సహకారం పెంపొందేందుకు అవసరమైన పరిస్థితులను మరింత మెరుగుపరచాలని షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాలు నిర్ణయించాయి.

బయోకాన్ బయోలాజిక్స్‌లో ఈక్విటీ ఇన్ఫ్యూషన్‌తో కూడిన ప్రతిపాదిత లావాదేవీలు

న్యూఢిల్లీ, జూన్ 18:వయాట్రిస్ ఇంక్ కు చెందిన గ్లోబల్ బయోసిమిలర్స్ పోర్ట్‌ఫోలియోను బయోకాన్ బయోలాజిక్స్ లిమిటెడ్ (బయోకాన్ బయోలాజిక్స్)కి విక్రయించడం మరియు బయోకాన్ మరియు సీరం (ప్రతిపాదిత లావాదేవీ) ద్వారా బయోకాన్ బయోలాజిక్స్‌లో ఈక్విటీ ఇన్ఫ్యూషన్‌తో కూడిన ప్రతిపాదిత లావాదేవీని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదించింది.

ప్రతిపాదిత లావాదేవీలో వయాట్రిస్ ఇంక్. (వయాట్రిస్)కు చెందిన గ్లోబల్ బయోసిమిలర్స్ పోర్ట్‌ఫోలియో (మైలాన్ ఇంక్ (మైలాన్) పరోక్ష మాతృ సంస్థ బయోకాన్ బయోలాజిక్స్ మరియు దాని అనుబంధ సంస్థకు నగదు మరియు స్టాక్ పరిశీలన మరియు 1 (ఒకటి) సాధారణ ఈక్విటీ షేర్‌ని కొనుగోలు చేయడం వంటివి ఉంటాయి. మరియు కంపల్సరీ కన్వర్టిబుల్ ప్రిఫరెన్స్ షేర్‌లను సాధారణ ఈక్విటీ షేర్‌లుగా మార్చవచ్చు, మైలాన్ (వయాట్రిస్ యొక్క పరోక్ష అనుబంధ సంస్థ) ద్వారా బయోకాన్ బయోలాజిక్స్ యొక్క ఈక్విటీలో కనీసం 12.9% ప్రాతినిధ్యం వహిస్తుంది. ఫిబ్రవరి 27, 2022 నాటి లావాదేవీ ఒప్పందం ప్రకారం వయాట్రిస్ మరియు బయోకాన్ బయోలాజిక్స్ మధ్య కుదిరింది.

మైలాన్ - మైలాన్ అనేది పెన్సిల్వేనియా కార్పొరేషన్ మరియు వయాట్రిస్ యొక్క పరోక్ష పూర్తి అనుబంధ సంస్థ. వయాట్రిస్ అనేది గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ. పెన్సిల్వేనియాలోని కానన్స్‌బర్గ్‌లో దీని ప్రధాన కార్యాలయం ఉంది. 165 దేశాలు మరియు భూభాగాల్లోని రోగులకు అధిక నాణ్యత గల మందులను తీసుకురావడంపై దృష్టి సారించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్‌లు, జెనరిక్స్ మరియు బయోసిమిలర్‌లు మరియు ఓవర్-ది-కౌంటర్ ఉత్పత్తులతో సహా అనేక రకాల ఔషధాలను అందిస్తుంది.

బయోకాన్ బయోలాజిక్స్ - బయోకాన్ బయోలాజిక్స్ అనేది భారతదేశంలో విలీనం చేయబడిన షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీ. బయోకాన్ బయోలాజిక్స్ అనేది బయోకాన్ యొక్క బయోసిమిలర్స్ వ్యాపారంపై దృష్టి సారించి బయోకాన్ యొక్క అనుబంధ సంస్థ. బయోకాన్ బయోలాజిక్స్ భారతదేశంలో బయోసిమిలర్లు, ఇన్సులిన్‌లు మరియు ఔషధ పదార్థాల వంటి ఔషధ సూత్రీకరణల తయారీ మరియు వాణిజ్యీకరణలో నిమగ్నమై ఉంది. భారతదేశంలో, బయోకాన్ బయోలాజిక్స్ నేరుగా బి2సి విక్రయాలకు బాధ్యత వహించే బ్రాండెడ్ ఫార్ములేషన్ వ్యాపారాన్ని కూడా కలిగి ఉంది.

సీరమ్ ఇన్స్టిట్యూట్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (సీరమ్) - సీరం అనేది భారతీయ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మరియు సీరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ.

గ్లాక్సో స్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ హోల్డింగ్స్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ పునర్నిర్మాణాన్ని కొనుగోలు చేయడానికి సీసీఐ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 18:కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కాంపిటీషన్ యాక్ట్, 2002లోని సెక్షన్ 31(1) ప్రకారం గ్లాక్సో స్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ హోల్డింగ్స్ (నం.2) లిమిటెడ్ ("జేవిసీఓ") యొక్క కార్పొరేట్ పునర్నిర్మాణాన్ని కొనుగోలు చేయడాన్ని ఆమోదించింది.

ప్రతిపాదిత కలయికలో విభజన ద్వారా హెలియన్ చే కొనుగోలు చేయడం మరియు జేవిసీఓ వాటాదారులతో కూడిన వాటా మార్పిడి దశలతో సహా జేవిసీఓ కార్పొరేట్ పునర్నిర్మాణం ఉంటుంది. విభజన మరియు షేరు మార్పిడి దశలు పూర్తయిన వెంటనే హెలియన్ షేర్ హోల్డింగ్ జీఎస్కే, జీఎస్కే యొక్క అనుబంధ సంస్థలు మరియు జీఎస్కే యొక్క వాటాదారుల (కలిసి 68% హెలియన్ ఓటింగ్ హక్కులకు ప్రాతినిధ్యం వహిస్తుంది) మరియు (ప్రత్యక్షంగా/పరోక్షంగా) ఫైజర్ (హెలియన్ ఓటింగ్ హక్కులు 32% ప్రాతినిధ్యం వహిస్తుంది)

జీఎస్కే, యూకేలో రిజిస్టర్ చేయబడింది. ఇది ప్రిస్క్రిప్షన్ ఫార్మాస్యూటికల్స్, వ్యాక్సిన్‌లు మరియు కన్స్యూమర్ హెల్త్‌కేర్ ఉత్పత్తుల పరిశోధన, అభివృద్ధి, తయారీ మరియు మార్కెటింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా క్రియాశీలంగా ఉన్న ఫార్మాస్యూటికల్స్ కంపెనీ. వినియోగదారు ఆరోగ్య సంరక్షణ విభాగంలో, వివిధ సూచనల కోసం ప్రిస్క్రిప్షన్ లేకుండా (అంటే, ఓటీసీ) సాధారణంగా లభించే ఉత్పత్తుల పరిశోధన, అభివృద్ధి, తయారీ మరియు మార్కెటింగ్‌లో ఇది చురుకుగా ఉంటుంది.

ఫైజర్ అనేది పరిశోధన-ఆధారిత బయోఫార్మాస్యూటికల్ కంపెనీ మరియు వినూత్న ఔషధాల పరిశోధన, అభివృద్ధి, తయారీ మరియు మార్కెటింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా నిమగ్నమై ఉంది.

హెలియన్ అనేది ప్రస్తుతం ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు లేని కొత్త ఇన్‌కార్పొరేటెడ్ ఎంటిటీ.

జేవిసీఓ 2019లో స్థాపించబడింది. జీఎస్కే మరియు ఫైజర్ భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా సంబంధిత లెగసీ వినియోగదారుల ఆరోగ్య సంరక్షణ వ్యాపారాన్ని మిళితం చేసింది. జేవిసీఓ (దాని అనుబంధ సంస్థలు మరియు అనుబంధ సంస్థల ద్వారా) వినియోగదారు ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల తయారీ మరియు పంపిణీలో నిమగ్నమై ఉంది.

వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద హై టెన్షన్..

వరంగల్ ,జూన్ 18కంద్ర ప్రభుత్వ తీరును నిరాశిస్తూనే, పోలీసుల కాల్పుల్లో అశువులు బాసిన దామెర రాకేష్ మృతుని నిరశిస్తూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. వరంగల్ రైల్వే స్టైషన్ ఎదుట ప్రధాని మోదీ దిష్టిబొమ్మ ను ఆందోళనకారులు దగ్ధం చేశారు. నిరసన కారులు రైల్వే స్టేషన్ లోకి చొచ్చుక పోయే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసన కారులను అదుపు చేయడం కోసం పోలీసులు లాఠీచార్జి చేశారు.

ప్రభుత్వ ఆస్తుల జోలికి వెళితే కఠిన చర్యలు : డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

విజయవాడ, జూన్ 18:అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా సికింద్రాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో ఏపీ పోలీసులు అలర్ట్ అయ్యారు. తాజాగా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నిఘా వర్గాల సమాచారం మేరకు.. ప్రధాన రైల్వే స్టేషన్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విజయవాడ, గుంటూరు, అనకాపల్లి, విశాఖపట్నం, తిరుపతిలో హైసెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరిస్థితులను సమీక్షించుకుంటూ రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ పలు చర?యలు చేపట్టినట్లు స?పష్టం చేశారు. రైళ్లలో అనుమానితులను అదుపులోకి తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆస్తుల జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు కేసుల్లో ఇరుక్కుంటే అనంతరం ఏ ఉద్యోగమూ రాదంటూ వార్నింగ్ ఇచ్చారు. అబద్ధపు ప్రచారాలు, పుకార్లు పుట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

హన్మకొండ ఉ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అరెస్ట్

హైదరాబాద్, జూన్ 18:సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో ఖానాపురం మండలం దబీర్ పేటకు చెందిన రాకేష్ పోలీస్ కాల్పుల్లో మృతి చెందగా ఈ రోజు అతని అంత్యక్రియల్లో పాల్గొనడానికి వెళ్తున్న హన్మకొండ ఉ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డిని పర్వతగిరి మండలం చింత నెక్కొండ లో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ బాధ్యులు ఇనాగాల వెంకట్రామిరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ బాధ్యులు నమిండ్ల శ్రీనివాస్, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పులి అనిల్ కుమార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, వరంగల్ వెస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబెడ్కర్ రాజు, వరంగల్ వెస్ట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వనీ ప్రవేశ పెట్టిన అగ్నిపథ్ స్కీనీ విధానానికి వ్యతిరేకంగా వరంగల్ జిల్లా నర్సంపేట దబిర్ పేట గ్రామానికి చెందిన రాకేష్ మృతి చెందడం జరగింది. రాకేష్ మృతదేహం ఈ రోజు ఉదయం ఎంజీఎం మార్చురీలోని రాకేష్ మృతదేహాన్ని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల తో కలిసి సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తెరాస రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అహింసాయుతంగా నిరసనలు తెలపండి: సోనియాగాంధీ

న్యూఢిల్లీ: కేంద్ర కొత్తగా ప్రవేశపెట్టిన మిలటరీ రిక్రూట్‌మెంట్ స్కీమ్‌పై నిరసనలు పెల్లుబుకుతున్న నేపథ్యంలో పొరులంతా శాంతియుతంగా వ్యవహరించాలంటూ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారంనాడు ఒక ప్రకటన విడుదల చేశారు. "మీ (ప్రజా) వాణిని పట్టించుకోకుండా ప్రభుత్వం పూర్తిగా దిశానిర్దేశం లేని కొత్త పథకాన్ని ప్రకటించడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను. అహింసా పద్ధతిలో అందరూ శాంతియుతంగా నిరసనలు తెలపాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మీతోనే ఉంటుంది" అని సోనియాగాంధీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

యువతతో పాటు, పలువురు మాజీ సైనికులు, రక్షణ నిపుణులు కూడా అగ్నిపథ్ పథకాన్ని ప్రశ్నిస్తున్నారని, యువతకు తమ పార్టీ అండగా ఉంటుందని సోనియాగాంధీ అన్నారు. ఆర్మీలో లక్షలాది ఉద్యోగాల ఖాళీలు ఉన్నప్పటికీ రిక్రూట్‌మెంట్ల విషయంలో మూడేళ్లుగా జరుగుతున్న జాప్యంపై యువత మనోవేదనను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఎయిర్‌ఫోర్స్‌లో ప్రవేశానికి టెస్ట్‌లు రాసి ఫలితాలు, నియామకాల కోసం యువత ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ పూర్తి శక్తిసామర్థ్యాలతో యువతకు అండగా నిలుస్తుందని, వారి ప్రయోజనాల కోసం, స్కీమ్ ఉపసంహరణ కోసం బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. లోయర్ రెస్పిరేటర్ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్, కోవిడ్ అనంతర సమస్యలతో ప్రస్తుతం ఢిల్లీలోని ఆసుపత్రిలో సోనియాగాంధీ చికిత్స పొందుతున్నారు.

సమైక్య సాహితి, కరీంనగర్
రి.నెం. 3659/92
సమైక్య సాహితి విశిష్ట పురస్కారాల ప్రదానోత్సవం
తేది : 19-06-2022 ఆదివారం ఉ॥ 10.30 గంటలకు
వేదిక : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్,
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రక్కన, కరీంనగర్.
ముఖ్య అతిథి : శ్రీ ఎం. నాగేశ్వరరావు గారు, ఎడిటర్-ఈనాడు (ఏపీ)
విశిష్ట అతిథి : శ్రీ చేరాల నారాయణ గారు, చైర్మన్-కలయిక ఫౌండేషన్
ఆత్మీయ అతిథి : శ్రీ గాజుల రవీందర్ గారు కార్యనిర్వాహక అధ్యక్షులు-సాహితీ గౌతమి
ఆచార్య రజనితీ స్మారక పురస్కార గ్రహీత
పండిట్ అంజిబాబు గారు
ప్రఖ్యాత కథక్ నృత్య కళాకారులు, నృత్య శిక్షకులు
పురస్కార ప్రదాత : శ్రీ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ గారు, జిల్లా అదనపు పాలనాధికారి - కరీంనగర్.
మాడిశెట్టి మల్లయ్య స్మారక పురస్కార గ్రహీత
శ్రీ సువర్ణ వినాయక్ గారు
తెలుగు విభాగ సమన్వయకర్త, ఎస్.సి.ఈ.ఆర్.టి. హైదరాబాద్.
పురస్కార ప్రదాత : శ్రీ మాడిశెట్టి గోపాల్ గారు, అధ్యక్షులు - సమైక్య సాహితి
రావికంటి రామయ్య గుప్త స్మారక పురస్కార గ్రహీత
శ్రీ అవుసుల భాను ప్రకాశ్ గారు
ప్రముఖ అవధాని, కవి, రచయిత
పురస్కార ప్రదాత : శ్రీ రావికంటి శ్రీనివాస్ గారు, డిప్యూటి న్యూస్ ఎడిటర్, ఈనాడు హైదరాబాద్.
సంపత్ కుమారాచార్య స్మారక పురస్కార గ్రహీత
శ్రీ దరిపల్లి జయకుమార్ ఆచార్య గారు
మృదంగం లెక్చరర్, అన్నమాచార్య ప్రభుత్వ సంగీత కళాశాల, హైదరాబాద్.
పురస్కార ప్రదాత : శ్రీ కె.ఎస్.అనంతాచార్య గారు, ప్రధాన కార్యదర్శి, సమైక్య సాహితి
సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి... అందరూ ఆహ్వానితులే...
ఆహ్వానించువారు : బి.ఎస్.ఆర్. శర్మ, సమైక్య సాహితి-కరీంనగర్

అగ్నిపథ్‌తో అంధకారంలోకి దేశ యువత : మంత్రి హరీశ్‌రావు

నిజామాబాద్, జూన్ 18:కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ స్కీమ్ ద్వారా దేశ యువతను అంధకారంలోకి నెట్టేసే ప్రయత్నం జరుగుతుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశం కోసం సేవ చేసే ఆర్మీ జవాన్లపై కూడా బీజేపీ రాజకీయాలు చేయడం దారుణమన్నారు. రూ. 1.30 కోట్ల వ్యయంతో నిర్మించిన మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు. ఆర్మీ ఉద్యోగాలను కూడా ప్రైవేటీకరణ చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. అగ్నిపథ్ స్కీమ్ సరికాదని ప్రశ్నించిన నిరుద్యోగ యువతపై కాల్పులు జరపడం సరికాదన్నారు. బీజేపీ ఓ తెలంగాణ బిడ్డను పొట్టన పెట్టుకున్నదని తెలిపారు. సికింద్రాబాద్ విధ్వంసం టీఆర్ఎస్ పార్టీ వల్ల జరిగిందని బండి సంజయ్ వ్యాఖ్యానించడం సరికాదు.. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు జరుగుతున్నాయి. అవి మీరే చేయించుకుంటున్నారా? అని బండి సంజయ్‌ను హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. ప్రజల ఆకాంక్షలను, ఆశలను బీజేపీ ప్రభుత్వం అర్థం చేసుకోలేకపోతుందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

సాధారణ ప్రసవాలు పెరగాలి..

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందున్నప్పటికీ.. సాధారణ ప్రసవాల్లో వెనుకబడి ఉందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సాధారణ ప్రసవాలపై గ్రామాల్లో అవగాహన కల్పించారు. 34 శాతం పిల్లలకు మాత్రమే మొదటి గంటలో తల్లిపాలు అందుతున్నాయి. 66 శాతం మంది పిల్లలకు మొదటి గంటలో తల్లిపాలు అందడం లేదు.. ఇందుకు సీజేరియన్ ఆపరేషన్లే కారణమని పేర్కొన్నారు. మొదటి గంటలో తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. మోతెలో 15 కాన్పులు జరిగితే ఇందులో 12 పెద్ద ఆపరేషన్లు, మూడు మాత్రమే సాధారణ డెలివరీలు అయ్యాయని తెలిపారు. పిల్లల భవిష్యత్‌తో పాటు తల్లి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు.

యువతను రెచ్చగొట్టేలా మాట్లాడొద్దు: మంత్రి గంగుల

కరీంనగర్ , జూన్ 18: అగ్నిపథ్‌పై దేశ యువతలో ఉన్న వ్యతిరేకతను అర్థం చేసుకోకుండా ఇంకా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సికింద్రాబాద్ లో జరిగిన అల్లర్లపై బండి సంజయ్ మూర్ఖంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అగ్నిపథ్ విషయంలో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న నిరసనలు అక్కడి ప్రభుత్వాలు చేపడుతున్నాయా అని బండి సంజయ్‌ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలపై అబద్ధపు మాటలు మాట్లాడవద్దని సూచించారు.రాష్ట్రంలో సోమవారం నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. రైతులందరికీ సోమవారం నాటికి డబ్బులను చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ విధ్వంసం పక్కా పథకం ప్రకారం జరిగింది : బండి సంజయ్

హైదరాబాద్, జూన్ 18:సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ విధ్వంసం పక్కా పథకం ప్రకారం జరిగినదేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాలయం నుండే విధ్వంస కుట్ర జరిగిందని ఆరోపించారు. ఈ విధ్వంసం వెనుక సీఎం స్ట్రాటజిస్టు పథక రచన ఉందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రాష్ట్ర పోలీసులే కాల్పులు జరిపారని? అయినా కేంద్రాన్ని బదనాం చేయడం సిగ్గు చేటన్నారు. పోలీసుల కాల్పుల్లో మంత్రి చెందిన రాకేశ్ అంతిమ యాత్ర పేరుతో ఈరోజు వరంగల్ జిల్లాలో టీఆర్ఎస్ నేతలు విధ్వంసం స్రష్టించి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేస్తుండటం దుర్మార్గమన్నారు. ఆర్మీ అభ్యర్థులతోపాటు ప్రజలంతా వాస్తవాలు గమనించి కుట్రలను చేధించాలని కోరారు. ఈరోజు కరీంనగర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన శక్తి కేంద్ర ఇంఛార్జీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో విచిత్రమైన పరిస్థతి. బీజేపీని పదేపదే అరెస్ట్ చేస్తారు. కాంగ్రెస్ ను మాత్రం చూసీ చూడనట్లు వదిలేస్తారు.. హైదరాబాద్ లో మా తడాఖా చూపిస్తామని ముందే కాంగ్రెసోళు హెచ్చరించి 'చలో రాజ్ భవన్ ' పేరుతో విధ్వంసం స్రష్టించారు. పోలీసులకు సమాచారం ఉన్నా ముందస్తుగా అరెస్ట్ చేయరు. బీజేపీ గ్రాఫ్ పెరిగింది కాబట్టి.. బీజేపీని డామేజ్ చేసి కాంగ్రెస్ గ్రాఫ్ పెంచాలని సీఎం కేసీఆర్ నీచమైన కుట్రకు తెరదీసిండన్నారు. అగ్నిపథ్ ఒక గొప్ప పథకం? 17.5 సంవత్సరాల నుండి 23 ఏళ్ల వయసున్న యువకులను ఆర్మీలో చేర్చుకునేందుకు అగ్నిపథ్ స్కీంను ప్రవేశపెట్టారు. గతంలో వెయ్యి మంది దరఖాస్తు చేసుకుంటే కొద్ది మందిని మాత్రమే సెలెక్ట్ చేసేవాళ్లు. కానీ ఇకపైమ దరఖాస్తు చేసుకున్న వారందరినీ దాదాపు అగ్నివీరులుగా గుర్తించి 6 నెలల పాటు శిక్షణ ఇస్తారు. తొలి ఏడాది 30 వేల నుండి జీతం మొదలవుతుంది. నాలుగేళ్లపాటు అగ్నివీరులుగా కొనసాగే అవకాశం వచ్చిందన్నారు

అట్లాగే జీతంలో 70 శాతం నగదు అగ్ని వీరులకు అందజేస్తారు.. మిగిలిన మొత్తం కార్పస్ ఫండ్ కు జమ అవుతుంది. నాలుగేళ్ల తరువాత వంద మందిలో 25 శాతం మందిని సెలెక్ట్ చేసి ఆర్మీలో చేర్చుకుంటారు. మిగిలిన వాళ్లకు కార్పస్ ఫండ్ పేరిట 5 లక్షలతోపాటు కేంద్రం మరో 5 లక్షలు, మరో లక్ష వడ్డీ కలిపి మొత్తం 11 లక్షల రూపాయలు అందజేస్తారు. అట్లాగే ఇకపై జరిగే ఆర్మీ రిక్రూట్ మెంట్ లో అగ్ని వీరులకు 10 శాతం రిజర్వేషన్ కోటాను ప్రకటించారు. 4 ఏళ్లపాటు ఉద్యోగం చేసే సమయంలో 48 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుంది. దీనికితోడు అదనంగా మరో 44 లక్షల రూపాయలు కేంద్రం ఇస్తోంది. ఈ సర్వీసులో అంగవైకల్యం కలిగితే కూడా పరిహారం అందజేస్తుందని తెలిపారు. ఇంత గొప్ప స్కీం అగ్నిపథ్.. నిరుద్యోగిగా ఉంటే ఏం వస్తది? ఆర్మీలో పనిచేస్తే గౌరవం, దేశభక్తి పెరుగుతుంది. అగ్నిపథ్ లాంటి పథకాలు చాలా దేశాల్లో అమలు చేస్తున్నారు. ఈ పథకంపై ఏవైనా అనుమానాలు, అపోహలుంటే నివృత్తి చేసుకోవాలే తప్ప విధ్వంసాలు పాల్పడమేంది?. ప్రశ్నించారు.

అగ్నిపథ్ వద్దన్న యువకులను కాల్చి చంపుతున్నారు: మంత్రి హరీశ్ రావు

నిజామాబాద్, జూన్ 18: అగ్నిపథ్ వద్దన్న యువకులను కాల్చి చంపుతున్నారని మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్మీ ఉద్యోగాలకు కేంద్ర మంగళం పాడుతున్నదని ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో రూ.37 కోట్ల వ్యయంతో చేపట్టిన వంద పడకల దవాఖాన నిర్మాణానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. ఆర్మీని ప్రైవేట్‌పరం చేసే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. కేంద్రం నిర్ణయంతో దేశంలో అగ్ని రాజుకుందని చెప్పారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దాడుల వెనక ఇక్కడ టీఆర్ఎస్ హస్తం ఉంటే మరి ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న అల్లర్ల వెనుక ఎవరున్నారని ప్రశ్నించారు. యువకుల బాధ కేంద్రానికి అర్థంకావడం లేదని విమర్శించారు. బీజేపీ నేతలు బండి సంజయ్, డీకే అరుణ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ మాటలు తీయగా, చేతలు చేదుగా ఉన్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రతి ఒక్కరి ఉసురు పోసుకుంటున్నదని చెప్పారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి: ఎమ్మెల్యే చందర్

హైదరాబాద్, జూన్ 18:తెలంగాణ రాష్ట్ర సర్కారు అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన స్వశక్తి గ్రూపు మహిళల సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ, స్వయంఉపాధి పథకాల్లో నియోజకవర్గ మహిళలు శిక్షణ తీసుకోవాలని సూచించారు. అనంతరం వ్యక్తిగతంగానీ, సామూహికంగానీ కుటీర, చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. ఉత్పత్తులను ఎగుమతి చేసి మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.

ప్రకాశం జిల్లాలో భూకంపం

అమరావతి, జూన్ 18:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో ఒక్కసారిగా భూమి కంపించింది. జిల్లాలోని పొదిలి మండలం మాదిరెడ్డిపాలెం గ్రామంలో సుమారు ఐదు సెకన్లపాటు భూమి కంపించింది. పలు ఇళ్లకు నెర్రెలుబారాయి. ఇంట్లోని వంటసామాన్లు కిందబడ్డాయి. మూగ జీవాలు ఉలిక్కిపడ్డాయి. మాదిరెడ్డిపాలెం వాసులు భయాందోళనలతో ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు.

ఈ దేశాల్లో పుట్టిన వారు ఆర్మీలో చేరాలి

న్యూఢిల్లీ, జూన్ 18:పలు దేశాల్లో పుట్టిన వారు తప్పనిసరిగా సైన్యంలో చేరి దేశ సేవలు అందించాల్సిందేనట. అయితే వారికి ప్రభుత్వం తరుపు నుంచి నామ మాత్రపు జీతం మాత్రమే దక్కుతుంది. కొన్నేళ్ల పాటు సైన్యంలో పని చేసిన వారు బయటకి వచ్చిన తరువాత సాధారణ పౌరులుగా జీవించాల్సి ఉంటుంది. రష్యన్ చట్టాల ప్రకారం ఆ దేశంలో పుట్టిన 18 నుండి 27 సంవత్సరాల వయస్సు గల పురుషులకు 12 నెలల పాటు సైనిక సేవ తప్పనిసరి. ఇలా సైనిక సేవ చేసే వారిని హేజింగ్ అని పిలుస్తారు. అయితే వారి మత పరమైన విశ్వాసాలు, నమ్మకాలు సైనిక సేవకు విరుద్ధంగా ఉంటే సైనికేతర రూపమైన జాతీయ సేవను ఎంచుకోవడానికి రష్యన్ రాజ్యాంగం అనుమతిస్తుంది. ఎందులోనూ భాగస్వామ్యం కాకపోతే జరిమానా భరించడం లేదా జైలు శిక్ష ను అయినా అనుభించాల్సి ఉంటుంది. ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలోనూ వీరిని ఉపయోగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కాగా వీటి నుంచి తప్పించుకునేందుకు 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు గల చాలా మంది రష్యన్లు దేశం నుంచి పారిపోతున్నారని ఇటీవలి నివేదికలు తెలుపుతున్నాయి.దక్షిణ కొరియా, ఉత్తర కొరియా గత 72 సంవత్సరాలుగా సాంకేతికంగా యుద్ధంలో ఉన్నాయి. శత్రుత్వం ఫలితంగా రెండు దేశాలు తమ సైన్యాన్ని బలపరిచాయి. ఉత్తర కొరియా 'సోంగున్' అని కూడా పిలువబడే మిలిటరీ-ఫస్ట్ పాలసీని అనుసరిస్తుంది, దీని కింద అన్ని వనరులకు మొదట సైన్యం ప్రాధాన్యత ఇవ్వాలి ఉంటుంది. సాధారణంగా ఇక్కడ 17-18 సంవత్సరాల వయస్సులో సైనిక సేవలో చేరాల్సి ఉంటుంది. గతంలో పురుషులు అయితే 13 సంవత్సరాలు, మహిళలు అయితే 10 సంవత్సరాలు ఆర్మీలో సేవలందించాలి. కానీ 2003 నుంచి దీనిని పురుషులకు 10, మహిళలు 7 సంవత్సరాలకు తగ్గించారు. కాగా గతంలో మహిళలకు సైనిక సేవ స్వచ్ఛందంగా ఉండేది. అయితే 2015 నుంచి తప్పనిసరి చేశారు. ఇక ఇజ్రాయెల్,బ్రెజిల్,ఇరాన్, టర్కీ,క్యూబా, స్విట్జర్లాండ్,ఎరిత్రియా,స్వీడన్ లో జన్మించిన వారు కూడా తప్పనిసరిగా ఆర్మీలో చేరాల్సి ఉంటుంది.

త్వరలో పంచాయతీ భవనాల నిర్మాణం

హైదరాబాద్, జూన్ 18:గిరిజన ప్రాంతాల్లో కొత్తగా ఏర్పడిన పంచాయతీల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నది. పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా ఈ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాయి. ఒక్కో గ్రామ పంచాయతీ భవనానికి రూ.25 లక్షల చొప్పున నిధులు వెచ్చిస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. దీని కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.600 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 1,177 ఆదివాసీ గూడేలు, లంబాడీ తండాలను ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వీటితోపాటు ఏజెన్సీ, ఎస్టీ రిజర్వు ప్రాంతాల్లోని మొత్తం 3,146 గ్రామాలకు గాను 1,892 గ్రామాల్లో కొత్త పంచాయతీ భవనాలను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. వీటితోపాటు ఇప్పటికే ఉన్న కొన్ని గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేవని గుర్తించింది.

ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖల మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ ఇటీవల తమ శాఖల ఉన్నతాధికారులతో సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించి.. కొత్తగా నిర్మించే గ్రామ పంచాయతీ భవనాల నమూనా, నిర్మాణ వ్యయం వంటి అంశాలపై సమాలోచనలు జరిపారు. అనంతరం ఉట్నూరు, భద్రాచలం, ఏటూరునాగారం, మన్ననూరు ఐటీడీఏల పరిధిలోని గ్రామ పంచాయతీల వాస్తవ స్థితిగతులపై గిరిజన సంక్షేమ శాఖ అధ్యయనం చేసింది. నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి ఒక్కో గ్రామంలో 1,000 చదరపు గజాల స్థలాన్ని గుర్తించాలని, భవన నిర్మాణాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సర్పంచ్‌లను, గ్రామ కార్యదర్శులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియ పూర్తయినట్టు ప్రభుత్వానికి నివేదిక అందగానే కొత్త పంచాయతీ భవనాల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, ఇందుకు నిధుల కొరత లేదని గిరిజన సంక్షేమ శాఖ స్పష్టం చేసింది.

ఏడాది చివరికి 20-25 నగరాల్లో 5జీ నెట్‌వర్క్ టెలికాం- మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, జూన్ 18:ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని 20 నుంచి 25 నగరాల్లో 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుందని కేంద్ర టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. విదేశాలతో పోల్చితే 5జీ రేట్లు దేశంలో తక్కువగానే ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని మొబైల్ డేటా చార్జీలు ప్రపంచంలోనే చాలా తక్కువని వెల్లడించారు. మీడియాతో శనివారం మాట్లాడిన అశ్విని వైష్ణవ్, 5 జీ గురించి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి 20-25 నగరాల్లో అందుబాటులోకి వస్తుందని నమ్మకంతో చెబుతున్నానని అన్నారు. 'విశ్వసనీయ నెట్‌వర్క్ ప్రొవైడర్ల జాబితాలో భారతదేశం పేరు అగ్రస్థానంలో ఉంది. భారతదేశం అభివృద్ధి చేసిన సాంకేతికతపై ప్రపంచం ఆసక్తి చూపుతోంది' అని తెలిపారు.

ప్రపంచ వ్యాప్తంగా డేటా రేట్లు సగటున 25 డాలర్లు ఉండగా దేశంలో కేవలం 2 డాలర్లగా ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ నేపథ్యంలో 5 జీ డేటా రేట్లు కూడా దీనికి అనుగుణంగా తక్కువగానే ఉంటాయని చెప్పారు. 'భారత టెలికామ్ కొత్త శకానికి 5 జీ నాంది' అని అభివర్ణించారు. 5 జీ టెక్నాలజీతోపాటు రాబోయే 6 జీ టెక్నాలజీ రంగంలో భారతదేశం అగ్రగామి దేశంగా ఆవిర్భవించే సమయం ఎంతో దూరంలో లేదని అన్నారు.

కాగా, 5జీ స్పెక్ట్రం బ్యాండ్ల వేలానికి కేంద్ర ప్రభుత్వం ఈ వారంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఈ నెలాఖరులో ఆక్షన్ జరుగవచ్చని భావిస్తున్నారు. 72 జీహెడ్జ్‌ను 20 సంవత్సరాలకు అమ్మనున్నారు. 5 జీ సేవలు 4 జీ కంటే పది రెట్లు వేగంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు.

ఏపీలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆడిట్ అధికారి

అమరావతి, జూన్ 18:ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అధికారులు దాడులు విస్తృతం చేస్తున్నారు. వారంరోజుల్లో నలుగురు అధికారులు, ఉద్యోగులను పట్టుకోవడం ఉద్యోగ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. తాజాగా శ్రీకాకుళం జిల్లా ఆడిట్ కార్యాలయంపై ఇవాళ అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సీనియర్ ఆడిటర్ శ్యామ్‌ప్రసాదరావు రూ.10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జిల్లాలోని ఒక వీఆర్వో రిటైర్డు అనంతరం చనిపోయాడు. అతడి రిటైర్‌మెంట్ బెనిఫిట్ కోసం బాధితుడు సీనియర్ ఆడిట్ అధికారి శ్యామ్ ప్రసాదరావును సంప్రదించగా రూ. 10వేల లంచం డిమాండ్ చేశాడు.

దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా అధికారులు కార్యాలయంపై దాడి చేసి లంచం తీసుకుంటున్న అధికారిని పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

శ్రీ త్యాగరాయగానసభ
"ISO 9001:2015" Certified
(ప్రపంచ రికార్డులు పొందిన సంస్థ) రి.నెం.103/1967
నిర్వహణలో
ఎందరో మహానుభావుల మధుర స్మృతులతో...
ప్రముఖ సాహితీవేత్త శ్రీ దివాకర్ల వెంకటావధాని గారి జయంతి
తేది : 23.06. 2022 ఉ॥ 10.30 గం॥లకు వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక
ముఖ్య అతిథి : శ్రీ బుద్ధా మురళి, తెలంగాణ సమాచార చీఫ్ కమీషనర్
సభాధ్యక్షులు : శ్రీ కళా వి.ఎస్. జనార్దన్ మూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ
విశిష్ట అతిథి : శ్రీ శంకర నారాయణ, ప్రముఖ హాస్యావధాని, సీనియర్ పాత్రికేయులు
గౌరవ అతిథి : శ్రీ మాణిక్, సినీ, టీవి నటులు
ఆత్మీయ అతిథి : శ్రీ రఘుశ్రీ, మానస ఆర్ట్ థీయేటర్స్

లక్ష్యం కోసం శ్రమిస్తే.. విజయం మీ సొంతమవుతుంది- వైరా ఏసీపీ

సాధన రస్మీ పెరుమాళ్, ట్రైనీ ఐపిఎస్ అధికారి సంకీత్

ఖమ్మం, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి):పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పర్యవేక్షణలో ఎస్ ఆర్‌డబిజిఎన్‌ఆర్ కాలేజ్ లో కొనసాగుతున్న ప్రీ రిక్రూట్‌మెంట్ ట్రైనీ అభ్యర్థుల తరగతులకు హాజరైన పోలీస్ అధికారులు మాట్లాడుతూ ..

ఒత్తిడి, భయం, అపోహలు వీడి మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రిపరేషన్ ఉండాలని, ఒక్కో సబ్జెక్టుకు కొంత టైం కేటాయించుకొని పక్కా ప్రణాళికతో సిద్ధమైతే కొలువు సాధించడం సులువు అవుతుందన్నారు. ప్రధానంగా అభ్యర్థులకి శిక్షణలో క్రమశిక్షణ చాల ముఖ్యమని అన్నారు.

ముఖ్యంగా ప్రతిరోజు న్యూస్ పేపర్లు చదవాలని, సబ్జెక్టులు, సిలబస్ లపై దృష్టి సారించాలని, సమయం చాలా విలువైనదని అనవసరమైన వాటికోసం సమయాన్ని వృధా చేసుకోవద్దని, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాన్ని సాధిస్తామనే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, కష్టసాధ్యమైన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు ఎక్కువ సమయాన్ని కేటాయించాలన్నారు. సూచించారు.

గాజుల సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బి ఎస్ పి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు

-దమళ్ళ సత్యనారాయణ

ఖమ్మం, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి):ఖమ్మం నగరం పాండురంగాపురం లో గాజుల సుధాకర్ గత సంవత్సరం కరోనాతో మృతి చెందాడు. శనివారం ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు దమళ్ళ సత్యనారాయణ, హాజరై గాజుల సుధాకర్, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గాజుల నవీన కుమారి, చిన్నారి ప్రజ్వల్, గాజుల రామ్మోహన్ రావు, విజయ, టిఆర్ఎస్ నాయకులు దామళ్ళ రవి, తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసులు బంద్.. ప్రభుత్వం కీలక నిర్ణయం

శ్రీలం, జూన్ 18:కొన్ని నెలలుగా ఆర్థిక సంక్షోభంతో విలవిల్లాడుతున్న శ్రీలంకలో ఇంధన నిల్వలు వేగంగా అడుగంటుతున్నాయి. ఈ క్రమంలోనే ఆ దేశ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే సోమవారం నుంచి ప్రభుత్వ ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలను బంద్ చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల కోసం టీచర్లు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వం ఆదేశించింది.

ఇప్పటికే దేశానికి వస్తున్న దిగుమతులకు డబ్బులు చెల్లించడానికి లంక ప్రభుత్వం నానా తంటాలూ పడుతోంది. అదే సమయంలో ఇంధన నిల్వలు కూడా వేగంగా తరిగిపోతున్నాయి. దాంతో పెట్రోలు, డీజిల్ కోసం ప్రజలు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి తలెత్తింది.

"ప్రస్తుతం దేశంలో ఉన్న పరిమిత ఇంధన సరఫరాను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రజా రవాణా వ్యవస్థ, ప్రైవేటు వాహనాలు నడపడంలో ఉన్న ఇబ్బందుల దృష్ట్యా అతి తక్కువ మంది ఉద్యోగులు మాత్రమే ఆఫీసులకు వచ్చేందుకు ఈ సర్క్యులర్ అనుమతినిస్తోంది" అంటూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హోం అఫైర్స్ మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఆదేశాలు విడుదల చేశాయి.

అయితే వైద్యారోగ్య శాఖలో పని చేసే వాళ్లు మాత్రం ఉద్యోగాలకు రావలసి ఉంటుందని ప్రభుత్వం సూచించింది. కొన్ని నెలలుగా శ్రీలంకలో ప్రతిరోజూ సుమారు 13 గంటలపాటు కరెంటు కోతలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న సంగతి తెలిసిందే. దేశ ఖజానాను కాపాడుకునేందుకే ఇక్కడి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. ఈ క్రమంలోనే ప్రైవేటు కంపెనీల టర్నోవర్‌ను బట్టి 2.5 శాతం సోషల్ కంట్రిబ్యూషన్ ట్యాక్స్ విధించడానికి కూడా లంక ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఆహ్వానం

శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య

మరియు

ప్రపంచ రికార్డులలో స్థానం పొందిన ఆడిటోరియం

శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో

శ్రీ కళాసుబ్బారావు కళావేదిక, చిక్కడపల్లి, హైదరాబాద్.

తేది :19-06-2022, ఆదివారము, సమయం : సా॥ 6.00 గంటలకు

" శ్రీమతి ఏకాపద్మ స్మారక పురస్కార ప్రధానోత్సవ సభ "

ముఖ్య అతిథి : ప్రొ॥ డా॥ డి. ఓబుల్ రెడ్డి, Ph.d
విశ్రాంత - ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయము.

సభాధ్యక్షులు : డా॥ ప్రతాప పుష్పయ్య,
విశ్రాంత - అడిషనల్ డైరెక్టర్, యానిమల్ హస్బెండరి.

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్. జనార్ధన్ మూర్తి,
అధ్యక్షులు - శ్రీ త్యాగరాయ గాన సభ.

గౌరవ అతిథి : శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం.

పురస్కార గ్రహీత : డా॥ శ్రీమతి శరణ్య, M.B.B.S., M.D.,
జనరల్ ఫిజీషియన్.

పురస్కార ప్రదాత : శ్రీ ఏకా నాగరాజ రామ మోహన రావు,
ప్రొప్రైటర్, పద్మ ఆప్టికల్స్.

వందన సమర్పణ : శ్రీమతి ఏకా వేంకట ధర్మ సంవర్ధని

శ్రీ కళా వి.ఎస్. జనార్ధన్ మూర్తి, అధ్యక్షులు - శ్రీ త్యాగరాయ గాన సభ
శ్రీమతి కళా శారద, ప్రధాన కార్యదర్శి - శ్రీ త్యాగరాయ గాన సభ

లంకా వెంకట సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు, శ్రీమతి భాను, కార్యదర్శి

శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య

ప్లాట్ నెం. 308, శ్రీ మణికంఠ అపార్టుమెంట్స్, కళ్యాణనగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, మలక్‌పేట్, హైదరాబాద్ - 500 047. సెల్ : 94404 48650

ఘనంగా సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థుల స్నాతకోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 18:సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసీ వైద్య కళాశాల మొదటి స్నాతకోత్సవం ఈరోజు నగరంలో జరిగింది. కేంద్ర కార్మిక, ఉపాధి, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్, కేంద్ర ఈశాన్య ప్రాంత సంస్కృతి, పర్యాటకం మరియు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, కేంద్ర కార్మిక ఉపాధి మరియు పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తెలీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంబీబీస్ వైద్యులుగా పట్టభద్రులైన దాదాపు 100 మంది విద్యార్థులతో కూడిన మొదటి బ్యాచ్ విద్యార్థులను మంత్రులు అభినందించారు.

కళాశాలలోని ఎంబీబీస్ గ్రాడ్యుయేట్ల మొదటి బ్యాచ్ (2016-2017) విద్యార్థులకు మెరిట్ అవార్డులు ప్రదానం చేశారు. కళాశాల డాక్టర్ ఎన్. కృష్ణ శ్రీ (8 బంగారు పతకాలు), డాక్టర్ ఎం. లక్ష్మీ లాస్య (5 బంగారు పతకాలు), డాక్టర్ అన్నపూర్ణ. కె (5 బంగారు పతకాలు), డాక్టర్ పివిఎస్ లలిత సాయి శ్రీ (5 బంగారు పతకాలు)అత్యధిక అవార్డులు పొందారు. సనత్‌నగర్ ఈఎస్ఐసీ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్.ఎం పట్టభద్రులైన విద్యార్థుల తో ప్రమాణం చేయించారు.

పట్టభద్రులైన యువ వైద్యులను శ్రీ భూపేందర్ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వైద్య సేవల ద్వారా సమాజానికి ఉత్తమమైన సేవ అందించవచ్చునని అన్నారు. 'శ్రమ యోగుల' శ్రేయస్సును అందించే అవకాశం తమకు లభించిందని గుర్తుంచుకొని వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అన్ని ఈఎస్ఐసీ ఆసుపత్రుల ఆధునీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అన్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లోని ఈఎస్ఐసీ లో కొత్త క్యాథ్‌లాబ్, న్యూక్లియర్ మెడిసిన్ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చామని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి శాఖ తెలిపారు. రామగుండం, శంషాబాద్, సంగారెడ్డి లో 100 పడకల ఆసుపత్రులు నిర్మించేందుకు స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని మంత్రి తెలిపారు.

పారామెడికల్ వంటి రంగాల కోసం నైపుణ్యం కలిగిన సిబ్బందిని అందించేందుకు ఈఎస్ఐసీలో ప్రత్యేక కోర్సులను తొలిసారి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రి వెల్లడించారు. దీర్ఘకాలిక ఉన్న సిబ్బంది కొరతను అధిగమించేందుకు 8 నెలల స్వల్ప వ్యవధిలో 6400 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించామని మంత్రి తెలిపారు. దీనిలో 2000 మందికి పైగా వైద్యులు మరియు బోధన అధ్యాపకుల పోస్టులను కూడా భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. ఇ-శ్రమ్ పోర్టల్‌లో 28 కోట్ల మంది కార్మికులను నమోదు అయినట్లు మంత్రి తెలిపారు. నిర్మాణ ప్రాజెక్టులు మరియు ఖాళీల పర్యవేక్షణ కోసం మరిన్ని పోర్టల్‌లను ప్రారంభించామని మంత్రి తెలిపారు.

సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రి సిబ్బంది అంకితభావం,అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవల పట్ల స్థానిక ఎంపీ కూడా అయిన కేంద్రమంత్రి శ్రీ కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గతంలో తాను ఆసుపత్రిని సందర్శించిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఇఎస్ఐసి లబ్ధిదారులకే కాకుండా సాధారణ ప్రజలకు కూడా ఇఎస్ఐసి ఆసుపత్రి నిస్వార్థ సేవలను అందించిందని అన్నారు.

అంతకుముందు, కేంద్ర పెట్రోలియం , సహజ వాయువు శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తెలి ఎమ్‌బిబిఎస్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు తన శుభాకాంక్షలు తెలిపారు. స్వస్థ్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణం కోసం సాగుతున్న ప్రయత్నాలకు వైద్యులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు.

కార్మిక , ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సునీల్ బరత్వాల్, ఇఎస్ఐసి డైరెక్టర్ జనరల్ శ్రీ ముఖ్మీత్ ఎస్ భాటియా, మెడికల్ కమిషనర్ (వైద్య విద్య) డాక్టర్ అన్షు ఛబ్రా, ఇఎస్ఐసి కి చెందిన ఇతర అధికారులు స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

-ఆయుష్ ఆధ్వర్యంలో సామూహిక యోగా ర్యాలీ

-సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి

రాజన్న సిరిసిల్ల, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి):యోగాతో సంపూర్ణ ఆరోగ్యంయోగాకు అలవాటు పడితే ప్రశాంత , ఆరోగ్యకర జీవితం సొంతం అవుతుందని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు .

ఈ నెల 21 న 8 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శనివారం సామూహిక యోగా అవగాహన ర్యాలీనీ జిల్లా ఆసుపత్రి నుండి ప్రారంభించి గాంధీ చౌక్ వరకు నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సకల మానవాళి ఆరోగ్యం కోసం ప్రపంచానికి భారత దేశం అందించిన గొప్ప కానుక యోగా అని పేర్కొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వ్యాయామం చేయాలని అన్నారు.

సిరిసిల్ల డీఎస్పీ చంద్ర శేఖర్ మాట్లాడుతూ...యోగా మానసిక, శారీరక రుగ్మతలను దూరం చేస్తుందని అన్నారు. యోగా వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం కలుగుతుందన్నారు.

8వ అంతర్జాతీయ యోగా వేడుకల జిల్లా నోడల్ అధికారి డా. నీరజ× మాట్లాడుతూ.ప్రతిమనిషి సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించాలంటే యోగా ఉత్తమమైన సాధనం అన్నారు. మంచి ఆలోచనలు రావడానికి యోగా చాలా దోహదపడుతుందన్నారు. మనిషి యొక్క మానసిక ప్రశాంతత పొందాలంటే యోగా ఉత్తమమైనదన్నారు. శాస్త్రియంగా యోగా ప్రపంచ వ్యాప్తమైందని, మనిషికి మంచి ఆలోచనలు వస్తే సమాజం బాగుపడుతుందన్నారు.ఈ నెల 21 న ఉదయం సిరిసిల్ల కొత్త చెరువు పార్క్ లోవివిధ శాఖలు, సంస్థలను సమన్వయంతో యోగా దినోత్సవాన్ని నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు,పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

స్టేషన్ హౌస్ ఆఫీసర్లందరూ ప్రతి ఫంక్షనల్ వర్టికల్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.ఆర్.కె ప్రసాద్

ఖమ్మం, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి):జిల్లా ఎస్పీ సునీల్ దత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.ఆర్.కె ప్రసాద్, సూచనలతో డీసీఆర్బీ డిఎస్పీ నందీరామ్, ఆధ్వర్యంలో శనివారం రోజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని పోలీసు అధికారులందరితో ఫంక్షనల్ వర్టికల్స్ అమలుపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు హాజరయ్యారు. జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్లో అన్ని ఫంక్షనల్ వర్టికల్స్ అమలు తీరును వివరిస్తూ పరిపాలనా సౌలభ్యం కొరకు ఎలాంటి చర్యలు చేపట్టాలో ఈ సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి అడ్మిన్ ప్రసాద్, మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో అమలు

చేయాల్సిన 14 ఫంక్షనల్ వర్టికల్స్ పై పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి వారి విధులలో "రోల్ క్లారిటీ"ఉండేలా ఎప్పటికప్పుడు వారికి సూచనలు ఇస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించేలా చూసుకోవాలని సూచించారు. బ్లూ కోల్ట్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, క్రైమ్ స్టాఫ్, రిసెప్షన్, మెడికల్ సర్టిఫికెట్ డ్యూటీ, సెక్షన్ ఇంచార్జి, స్టేషన్ రైటర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, సమన్స్ డ్యూటీ వర్టికల్స్ కు కేటాయించిన సిబ్బంది పనితీరును బట్టి వారికి రివార్డులు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డీసీఆర్బీ డిఎస్పీ నందీరామ్, హెచ్ఏటీయు సిఐ వెంకటేశ్వర్లు, పీసీఆర్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్బి సిఐ నాగరాజు, మరియు జిల్లాలోని ఎస్ హెచ్ వో లు అందరూ పాల్గొన్నారు.

మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మందికి అన్నదానం

-402 రోజులకు చేరుకున్న సేవలు

రాజన్న సిరిసిల్ల, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి):మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న అన్నదాన కార్యక్రమాలు శనివారం 402 రోజులకు చేరుకున్నాయి. ఆలయ పార్కింగ్ వద్ద, లక్షగపతి కాంప్లెక్స్ ముందు, భీమేశ్వర ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్నర్థులకు, యాచకులకు 100 మందికి ట్రస్ట్ సభ్యులు అన్నదానం చేశారు. అన్నదాతలుగా నమిలికొండ వెంకటేశ్వర శర్మ-హరిత దంపతులు, గూడూరి సంతోష్-కల్యాణి దంపతులు, శాశ్వత దాతలు రవీందర్- జ్యోతి, రొక్కం నర్సింహారెడ్డి - వసంత దంపతులు, జువ్వాడి వెంకటేశ్వరరావు -స్నేహలత దంపతులు అందించిన విరాళాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, జూలపెల్లి రాజు,ప్రతాప నటరాజు, తమ్మల సంతోష్, గూడూరి సంతోష్, యేలేశ్వరం సాయి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ ఎంపీడీవో ఎన్ నరేష్ ఆనంద్ పై వేటు

--విధుల పట్ల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం ఆరోపణలు

--సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

--ఎంపిడివో ఇంఛార్జి బాధ్యతలు చేపట్టిన వేములవాడ ఎంపిఓ శ్రీధర్

రాజన్న సిరిసిల్ల, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ నరేష్ ఆనంద్ ను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపిడిఓ ఎన్ నరేష్ ఆనంద్ పై విధుల పట్ల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం చేస్తున్నారని ఎంపీపీ బూర వజ్రమ్మ ఆరోపించారు.అట్టి ఆరోపణలపై ఎంపిడివో ఎన్ నరేష్ ఆనంద్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విచారణకు ఆదేశించారు.దీనిపై జడ్పిపీపి డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎంపిడివోపై వచ్చిన ఆరోపణలను నిజమని తేల్చారు. కాగావిధుల పట్ల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం చేస్తున్నారని తేలడంతో వేములవాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ నరేష్ ఆనంద్ సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ ఎంపిడివో ఇంఛార్జి బాధ్యతలు వేములవాడ ఎంపిఓ శ్రీధర్ కు అప్పగించారు.

ప్రభుత్వ స్కూళ్లలో పాఠాలు అంతంతే.!

హైదరాబాద్, జూన్ 18: ప్రభుత్వం ఒకవైపు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూనే.. సర్కార్ బడుల పట్ల నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తోంది. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 13నుంచి పాఠశాలలు వేసవి సెలవులు అనంతరం ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయినా ఇప్పటి వరకు పుస్తకాలు రాకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పుస్తకాల ముద్రణ ఆలస్యం కావడంతో అధికారులు ఏమి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ప్రభుత్వం ఇప్పటికే బ్రిడ్జికోర్సు పేరుతో 2021-22 విద్యా సంవత్సరంలో విద్యార్థులు చదివిన తరగతులకు సంబంధించిన పాఠ్యపుస్తకాల్లోని పాఠాలనే మళ్లి బోధించాలని సూచించినట్లు సమాచారం. తర్వాత పుస్తకాలు పంపిణీ ప్రక్రియను చేపట్టి.. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సరైసరీతిలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేపడతామని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. అయినా పుస్తకాలు, దుస్తుల కొరత తీవ్రంగా వేధిస్తుండటంతో అనేక మంది విద్యార్థులు బ్రిడ్జికోర్సు తరగతులకు గైర్హాజర్ అవుతున్నట్టు తెలుస్తోంది.

రాజధాని హైదరాబాద్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఉపాధ్యాయులను భర్తీ చేయకపోవడంతో పాటు పదోన్నతులు సైతం కల్పించక పోవడంతో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లు అధికారిక సమాచారం. దీనికి తోడు విద్యా వాలంటీర్ల నియామకానికి సైతం ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు తిప్పలు తప్పక పోవచ్చనే ప్రచారం జరుగుతోంది. విద్యార్థులకు పాఠాలు బోధించాలంటే తీవ్ర సమస్యలు ఎదుర్కొవాల్సిన దుస్థి తి నెలకొంది. ఇప్పటికే రాజ్ భవన్‌లాంటి పాఠశాలను ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోంది.

కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

రాజన్న సిరిసిల్ల, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా తమిళనాడు ఏఐసిసి కార్యదర్శి భాస్కరన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి ఆది శ్రీనివాస్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ముడిగే చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల విష్ణు ప్రసాద్, కనికరపు రాకేష్,చిలివేరి శ్రీనివాస్,రగిరి నగరాజ్,వకాలబరణం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అగ్నిపథ్‌ను తక్షణమే రద్దు చేయాలి..రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు బోయినపల్లి వినోద్‌కుమార్ లేఖ

హైదరాబాద్, జూన్ 18:అగ్నిపథ్‌ను తక్షణమే రద్దు చేయాలి..రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు బోయినపల్లి వినోద్‌కుమార్ లేఖత్రివిధ దళాల్లో సైనిక నియామకం కోసం కేంద్రం తీసుకొచ్చిన అగ్నిపథ్ స్కీం దేశ యువతలో ఆందోళన కలిగిస్తోందని, దాన్ని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. ఈ మేరకు రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు శనివారం ఓ లేఖ రాశారు. ఈ స్కీంను ఉపసంహరించుకొని యువతలో భరోసా పెంచాలని వినోద్‌కుమార్ లేఖలో కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్యలు యువత ఆశలను నీరుగార్చేలా ఉన్నాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఇది దేశానికే ఏమాత్రం క్షేమకరం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మోదీ సర్కారు మొదటినుంచీ అనాలోచిత నిర్ణయాలతో దేశ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నదని పేర్కొన్నారు.ఆర్మీలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరపాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తనను ఆశ్చర్యానికి గురి చేస్తోందని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో తన హృదయం గాయ పడిందని వినోద్‌కుమార్ తెలిపారు.భారతదేశ సరిహద్దుల్లో ప్రమాదకర పొరుగు దేశాలు పొంచి ఉన్నాయని, జమ్మూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా శత్రువులతో ప్రమాదముందని వినోద్‌కుమార్ తెలిపారు. ఇలాంటి సమయంలో అగ్నిపథ్‌లాంటి స్కీం అమల్లోకి తీసుకురావడం ఎంత ప్రమాదకరమో తెలియదా? అని వినోద్ కుమార్ ప్రశ్నించారు. అమెరికా, ఫ్రాన్స్, ఇటలీలాంటి దేశాల్లో మిలిటరీ శిక్షణ తప్పనిసరి అని, అందు కోసం ఆయా దేశాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తారని తెలిపారు. అలాంటి పరిస్థితులు మన దేశంలో లేవని, ఆ దేశాల పద్ధతులను నకలు చేస్తే ఎలా? అని ఆయన ప్రశ్నించారు.మోదీ సర్కారు జై జవాన్.. జై కిసాన్ నినాదాన్ని తుంగలో తొక్కిందని వినోద్‌కుమార్ మండిపడ్డారు. లాభాల బాటలో నడుస్తున్న రైల్వే, ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, బీహెచ్ఈఎల్, బ్యాంకులు, వివిధ ఆయిల్ కంపెనీలు, ఈసీఐఎల్‌లాంటి అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందన్నారు. ఆ కుట్రలో భాగంగానే అగ్నిపథ్ స్కీం తీసుకొచ్చారని అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా రాజుకుంటున్న ఆగ్రహ జ్వాలలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా అగ్నిపథ్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని వినోద్ కుమార్ ఆ లేఖలో పేర్కొన్నారు.

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత కోచింగ్

మహబూబాబాద్, జూన్ 18: (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని పి ఎస్ ఆర్ స్కూల్ నందు నిరుద్యోగ యువతీ యువకులకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న టువంటి ఉచిత కోచింగ్ సెంటర్ ని సందర్శించిన సర్కిల్ ఇన్స